నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
సోమవారం | 25 మార్చి 2024 | పేజీలు 12

ప్రచారంలో దూకుడు పెంచిన టిడిపి అభ్యర్థి జెసి అస్మిత్ రెడ్డి

## రాష్ట్ర అభివృద్ధిలో వైసిపి ప్రభుత్వం విఫలం



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల పర్వంలో ప్రచారంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జేసీ అస్మిత్ రెడ్డి దూకుడు పెంచారు. ప్రచారంలో భాగంగా జేసీ అస్మిత్ రెడ్డి జనసేన పార్టీ నాయకులతో కలిసి పోరాట కాలనీ లో ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా వీధుల్లో పర్యటిస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందేలా సూపర్ సిక్స్ పథకాల మేనిఫెస్టోను తెలుగుదేశం పార్టీ ప్రవేశ పెట్టిందన్నారు. రాష్ట్రఅభివృద్ధి లో వైసిపి ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రజా సమస్య పరిష్కారం, రాష్ట్ర అభివృద్ధి ఒక చంద్రన్న కే సాధ్యమని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జెసి అభిమానులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రచ్చ.. రచ్చ..

బియ్యం వాటాలో తేడాలు..



- లస్కర్లకు సిబ్బందికి పంచని అధికారులు...
- కార్యాలయంలోనే అధికారులు సిబ్బంది మధ్య వాగ్వివాదం...
- 75 క్వింటాళ్ల బియ్యాన్ని దారి మళ్లించిన జేఈ అల్తాఫ్
- సెటిల్మెంట్ చేసిన డిఈ మద్దిలేటి
- తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్న లస్కర్లు సిబ్బంది

కనేకల్లు మండల పరిధిలోని హెచ్ ఎల్ సి ఆయకట్టును ఆదాయ వనరుగా మలుచుకున్న ఇరిగేషన్ అధికారులు అనధికారికంగా రైతుల వద్ద నుంచి గత కొంతకాలంగా బియ్యాన్ని వాటాగా తీసుకుంటూ వచ్చారు. గతంలో రైతులు రూ.5000 చొప్పున చెల్లిస్తూ ఉండేవారు. ఆ తర్వాత ఇరిగేషన్ అధికారులు సిబ్బంది లస్కర్లకు ఎకరాకు రెండు లేదా మూడు బస్తాల చొప్పున బియ్యాన్ని ఇస్తూ వస్తున్నారు. ఇంతకాలం వాటాలు సక్రమంగా జరుగుతుండడంతో గుట్టుగా సాగిన ఈ వ్యవహారం కాస్త జె ఈ అల్తాఫ్ స్వార్థ బుద్ధికి బహిర్గతం కావాల్సి వచ్చింది.

అనంతపురం, మేజర్ న్యూస్

కాలువకు సకాలంలో నీరు వదలాలంటే ముందుగానే రైతుల వద్ద ఒప్పందం చేసుకున్న తర్వాతనే ఇరిగేషన్ అధికారులు రెండు మూడు రోజులు అటు ఇటుగా నీరు వదులుతూ వచ్చారు. ప్రజల రైతుల వద్ద నుండి 75 క్వింటాళ్ల బియ్యాన్ని వసూలు చేసి కేవలం కొంతమంది అధికారులకు మాత్రమే వాటాలు పంచి, మిగిలిన వాటిని రాత్రికి రాత్రి ఆల్విన్ వాహనం ద్వారా తరలించడంతో కార్యాలయ సిబ్బంది లస్కర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత కాలం అందరికీ

02

## వైఎస్సార్సీపీకి అండగా నిలవండి



నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని ఈద్గా మసీదులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ఆదివారం మధ్యాహ్నం నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముస్లిం మైనారిటీలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అందించిన సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి తెలియజేస్తూ నగరంలోని ఈద్గా మసీదులో జోహర్ నమాజ్ అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ముస్లింలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ

02

## పేరూరు ప్రాజెక్టుకు నీరు అందించడమే లక్ష్యం

- పేరూరు ఆయకట్టు ద్వారా రైతులను ఆదుకుంటాం
- అధికారంలోకి రాగానే పేరూరు ప్రాజెక్టుకు నీరందిస్తాం
- భూములు ఇచ్చిన ప్రతి రైతుకు నేటి ధర ప్రకారం పరిహారం ఇస్తాం
- ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి బ్రదర్స్ అరాచకాలకు ముగింపు పడింది
- ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పరిటాల సునీత వ్యాఖ్యలు
- మద్దలచెరువులో కవ్వింపు చర్యలకు పాల్పడ్డ వైసిపి నాయకులు



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే పేరూరు ప్రాజెక్టుకి కచ్చితంగా నీరు అందిస్తామని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రెండవ రోజు కూడా ఆమె కనగానపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. కే.ఎన్.పాళ్యం, శివపురం కొట్టాల, శివపురం, మద్దలచెరువు, మద్దలచెరువు తాండ, వేపకుంట, కొండపల్లి తదితర గ్రామాల్లో ఆమె విస్తృతంగా పర్యటించారు. గ్రామాల్లోకి వచ్చిన పరిటాల సునీతకు అడుగడుగు ఘన స్వాగతం లభించింది. గ్రామాల్లో పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ ప్రవేశపెట్టిన బాబు సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ముఖ్యంగా రైతులకు ప్రత్యేకంగా 20వేల రూపాయలు పెట్టుబడి సాయం, నిరుద్యోగ భృతి, మహిళలకు ప్రతి నెల 1500 ఆర్థిక సాయం, ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్న అందరికీ అమ్మకు వందనం, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం వంటి పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అసమర్థత వల్ల పేరూరు ప్రాజెక్టుకు నీరు అందలేదని విమర్శించారు. గతంలో తాము మొదలుపెట్టిన ప్రాజెక్టు ఇప్పటివరకు ఒక్క అడుగు ముందుకు పడలేదన్నారు. కనీసం రైతులకు పరిహారం కూడా ఎక్కడ ఇచ్చిన దాఖలాలు లేవన్నారు.

మిగతా 3లో

బ్రహ్మ గరుడ వాహనంపై

## ఖాద్రి లక్ష్మీ నృసింహుడు

- స్వామివారి దర్శనానికి పోటెత్తిన ఇలవేల్పులు
- తూర్పు రాజగోపురం కింద స్వామివారిని దర్శించు కున్న భక్తులు
- తలనీలాల సమర్పణకు కిక్కిరిసిన భక్తులు



**కదిరి, మేజర్ న్యూస్ :** శ్రీమద్ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం రాత్రి తొలి బ్రహ్మ గరుడ సేవ వాహనంపై లక్ష్మీ నృసింహుడు తిరుమాడ వీధులలో భక్తులకు దర్శనం కల్పించారు. శ్రీవారి అలంకరణ చేసి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి అనంతరం స్వామివారిని బ్రహ్మ గరుడ వాహనంపై ఆశీ నులై భక్తులకు ఆచార్య రిత్వికులు దర్శనం కల్పించగా.. స్వామి వారిని దర్శించుకుని భక్తులు పునీతుల య్యారు. యాగశాలలో నిత్య కైంకర్యాలు పూర్తి చేసిన అనంతరం మంటపోత్సవం స్వామివారిని తీసుకొచ్చారు. అనంతరం ఆచార రిత్వికులు బ్రహ్మ గరుడ వాహనంపై స్వామి వారిని ఊరేగించారు. ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి గోవిందా... అంటూ భక్తులు మొక్కలు తీర్చుకున్నారు. పక్షం రోజులపాటు జరిగే బ్రహ్మోత్సవాలను దేవ దేవతలు తిలకిస్తారని ప్రతీతి. బ్రహ్మ గరుడోత్సవం రోజు ( కదిరి పూర్ణిమ) స్వామి వారి ఇలవే ల్పులు ఆలయంలో ఒక్క పొద్దులు (ఉపవాసం) ఉంటూ మొక్కులు తీర్చు కున్నారు. బ్రహ్మ

మిగతా 2లో



టిడిపిని వీడి 50 కుటుంబాలు

## వైసీపీలోకి చేరిక

**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి మండల పరిధిలోని రావి వెంకటంపల్లి, టీ తిమ్మాపురం గ్రామాలలో 50 కుటుంబాలు టిడిపిని వీడి ఆదివారంఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సమక్షంలో వైసీపీలోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వైసిపి కండువా కప్పి పార్టీలోకి సాగర్వంగా ఆహ్వానించారు. వైసీపీకి చేరిన అనంతరం నాయకులు మాట్లాడుతూ తమ సాయ శక్తులతో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దరెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. నియోజవర్గ వ్యాప్తంగా ఫ్యాన్ గుర్తుకు వేసి వేయించి వైసిపి జెండా ఎగరవేస్తామని ధీమా మా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంద్రారెడ్డి, కేశవరెడ్డి, సుదర్శన్ రెడ్డి, వెంకటకృష్ణారెడ్డి తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

### రంజాన్ వేళలు

ఇఫ్తార్ ( సాయంత్రం)
6.33 ( సోమవారం )
సహారీ ( ఉదయం)
5.03 ( మంగళవారం )

## హిందూపురం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి.. బికేపార్థసారథిని కలిసిన ఆవుల కృష్ణయ్య



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** హిందూపురం పార్లమెంట్ టి ఎంపీ అభ్యర్థి.. బికే పార్థసారథిని మర్యాద పూర్వకంగా కలిసిన అనంతపురం పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షుడు ఆవుల కృష్ణయ్య పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గార్లదిన్నె మండల కన్వీనర్ పాండు మర్తాడు గ్రామ కమిటీ అధ్యక్షులు ఆవుల సురేష్ మరియు బండి పరశురాం దాసరి గంగాధర బన్నాల రాము మదమంచి శ్రీధర్ బీరే పెద్ద సుబ్బన్న రామచంద్ర మాసుల కేసప్ప బాబయ్య మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## తెదేపాతో బడుగు బలహీన వర్గాల సంక్షేమం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే బడుగు బలహీన వర్గాల సంక్షేమం సాధ్యమని రాష్ట్ర ఎంబీసీ సాధికార సభ్యులు బి. గోపాల్, వార్డు సభ్యులు రామాంజనేయులు, పార్టీ ఎస్సీ విభాగం నాయకులు వరప్రసాద్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ నగర్లో తెదేపా నాయకులు బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాల పట్ల కాలనీలో విస్తృత ప్రచారం చేపట్టారు. ప్రతి ఇంటిని సందర్శించి తెదేపా, భాజపా, జనసేన కూటమిని బలపరచాలని కోరారు. ఉరవకొండ నుంచి తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్ ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఇంటింటికి వెళ్లి ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు.తెదేపా, భాజపా, జనసేన కూటమి అధికారంలోకి వస్తే మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తున్నట్లు, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం, ఎలాంటి మినహాయింపు లేకుండా చదువుకునే పిల్లలందరికీ అమ్మబడి పథకం అమలు చేయనున్నట్లు వివరించారు. రాష్ట్ర పురోభివృద్ధి కోసం తెదేపా కూటమిని గెలిపించాలని నాయకులు ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీకి అండగా నిలవండి

మొదటి పేజీ తరువాయి

విభాగం జిల్లా అధ్యక్షుడు సైపుల్లా బేగ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఫయాజ్, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ రిజ్వాన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లిం మైనార్టీల పక్షపాతిగా అనేక సంక్షేమ పథకాలలో ముస్లింలకు ప్రథమ ప్రాధాన్యత కల్పించారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గా వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే గా అనంత వెంకటరామిరెడ్డి కి అవకాశం కల్పించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. నామినేటెడ్ పదవులతో పాటు రాజకీయ పదవులను ముస్లింలకు అందించి ముస్లింలకు సముచిత స్థానాన్ని కల్పించారని తెలిపారు. మైనారిటీలకు అండగా నిలిచే ప్రభుత్వం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని తెలుపుతూ ముస్లింలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రహంతుల్లా, కోఆప్షన్ సభ్యుడు శంషుద్దీన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాషా, షేక్షావలి, జావీద్, తానీషా, ఆదం, మదార్ వలి, జావిద్, వేముల నదీమ్, గఫార్, బాబావాలి, నజీర్, కైలాష్, ఖాజా పీర్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నాయకులు కణంపల్లి అను ప్రసాద్ ను పరామర్శించిన జయరామిరెడ్డి



అను ప్రసాద్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న జనసేన జిల్లా ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** అనంతపురం ఉమ్మడి జిల్లా కదిరి నియోజకవర్గ సీనియర్ జనసేన నాయకులు పార్టీ క్రియాశీలక సభ్యులు కణంపల్లి అను ప్రసాద్ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ అనంతపురం పావని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న జనసేన జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ జయరామిరెడ్డి ఆస్పత్రికి వెళ్లి అనుప్రసాద్ను పరామర్శించారు. ఆస్పత్రి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. కుటుంబ సభ్యులతో అను ప్రసాద్ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ కోసం పరితపించే ప్రసాద్ త్వరగా కోలుకొని ఆరోగ్యంగా జనసేన పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని కోరారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో లౌకికవాదాన్ని కాపాడుకుందాం...

### సిఎఎ, ఎన్ఆర్సిలను వ్యతిరేకిద్దాం



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణం సీఐటీయూ కాలనీలో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ అధ్యక్షుడు కసాపురం రమేష్, మారుతి ప్రసాద్ మాట్లాడుతూ 1907వ సంవత్సరం లయల్పూర్ జిల్లా భంగా గ్రామంలో జన్మించిన భగత్ సింగ్ చిన్నప్పటి నుండే గద్దర్ వీరులు, స్వాతంత్ర పోరాట యోధుల ఉద్యమాలకు ఆకర్షితులై చదువుకునే రోజుల నుండే స్వతంత్ర పోరాటంలో పాలుపంచుకున్నారని తెలిపారు. ముఖ్యంగా బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నుండి భారతదేశాన్ని విముక్తి చేయడానికి విద్యార్థుల్ని యువకుల్ని పెద్ద ఎత్తున ఉద్యమాల్లోకి తీసుకురావడంలో కీలక పాత్ర వహించారని తెలిపారు. వారి స్వార్థం కోసం కాకుండా ఈ దేశం కోసం అతి చిన్న వయసులోనే నవ్వుతూ ఉరి కంభం ఎక్కిన విప్లవ వీరులు అని కొనియాడారు. ఆనాడు భారత దేశంలో బ్రిటిష్ ప్రభుత్వం మతం మధ్య సిచ్చు పెట్టి పబ్బం కడుపుకోవాలని చూస్తే భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్, అల్లూరి, చంద్రశేఖర్ ఆజాద్ లాంటి వాళ్లు కుల మతాలకతీతంగా భారతీయులందరినీ ఏకం చేసి పోరాటాల్లోకి తీసుకువచ్చారని తెలిపారు. 1931 మార్చ్ 23న నవ్వుతూ ఉరి కంభం ఎక్కిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవుల యొక్క స్ఫూర్తితో తండోపతండాలుగా యువకులు స్వతంత్ర పోరాటంలో పాల్గొనడం వల్లే స్వతంత్రం సిద్ధించిందని తెలిపారు. నేడు సరిగ్గా సామ్రాజ వాద శక్తులు భారతదేశంలో చొరబడి ప్రజల సొమ్మును లూటీ చేస్తున్నాయని అన్నారు. ప్రజలు మతము మత్తులో, దేవుడు పేరుతో పోరాటంలోకి రాకుండా బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఆరోపించారు. నేడు దేశంలో నిరుద్యోగాన్ని పేదరికాన్ని పెంచారు ప్రజలు తిరుగుబాటు చేయకుండా యువతి యువకులందరినీ కూడా డ్రగ్లో ముంచేత్తుతున్నారని ఆరోపించారు. దేశ సంపదనంతా బడా కార్పొరేట్ కంపెనీలకు దోచిపెడుతున్నారని దేశంలో ఎన్నడూ లేనంత నిరుద్యోగాన్ని పేదరికాన్ని పెంచి పోషించారని ఆరోపించారు. ప్రజల పైన ధరలబారం, అనేక నిర్బంధాలు పెరిగిపోయి ప్రజలు ఆర్థికంగా చితికిపోయారని తెలిపారు.

కాబట్టి భారతదేశం నుండి మతోన్మాదులను తరిమి కొట్టాలని లౌకిక ప్రజాస్వామ్య వామపక్ష శక్తులను కాపాడుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ముఖ్యంగా విభజన హామీలు అయిన కడప ఉక్కు కోసం హామీలు సాధన కోసం విద్యార్థులు, యువత, కార్మిక, కర్షక, రైతులు ప్రజలు అందరూ పోరాటాలలో భాగస్వామ్యం కావాలని, హామీలు నెరవేర్చని బీజేపీని ఎండగడదమని, కేంద్రం వద్ద రాష్ట్ర హక్కులను తాకట్టు పెడుతున్న వైసీపీ, టీడీపీ, జనసేనలకు బుద్ధి చెబుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువకులు తదితరులు పాల్గొని భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవులకు నివాళి అర్పించారు.

## రచ్చ.. రచ్చ...

మొదటి పేజీ తరువాయి

వాటాలు సరిగ్గా వచ్చేవని, ఇప్పుడు జే ఈ అల్తాఫ్ కారణంగా తమ నోటి కాడ బువ్వ కొట్టారని వాపోయారు. ఇరిగేషన్ కార్యాలయంలోనే బాహాట oగా వాగ్వివాదానికి దిగడంతో డిఈ మద్దిలేటి సెటిల్మెంట్ చేసే ప్రయత్నం చేశారు. అయినా ఇరిగే షన్ కార్యాలయ సిబ్బంది లస్కర్లు తమ అసహనాన్ని వ్యక్తం చేస్తూ పెదవి విరిచారు. అసలు రైతుల వద్ద లంచం రూపంలో బియ్యం తీసుకోవడమే తప్పయితే ఇప్పుడు వాటి పంపకాల్లో తేడాలు వచ్చాయని బజారుకెక్కి రచ్చ రచ్చ చేయడం అనంత జిల్లాలోని చర్చనీయాంశమైంది. మరి ఉన్నత స్థాయి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి..?

**20ఏళ్లు ఇక్కడే ఉంటా.. జేఈ అల్తాఫ్... అండగా నిలుస్తున్న ఎఫ్ ఏసి ఏఈ రమణారెడ్డి..**

రైతుల వద్ద 75 క్వింటాళ్ల బియ్యాన్ని వసూలు చేసిన జేఈ అల్తాఫ్ గత ఆరున్నర సంవత్సరాలుగా స్థాన చలనం లేకుండా ఫెవికాల్ వీరుడిగా ఈ డివిజన్ లో విధులు నిర్వర్తిస్తున్నారు. మరో ఇరవై ఏళు ఇక్కడే ఉంటానని చెబుత్తున్నారు. ఇంత కాలం అధికారంలో ఉన్న ఓ ప్రజా ప్రతినిధి ఇంతకాలం ఆయనకు అండగా నిలిచారు. అయితే ఆయన ప్రస్తుతం అధికార పార్టీకి దూరంగా ఉన్నారు. ఇక కార్యాలయంలో ఏ సమస్య వచ్చినా ఎఫ్ ఏసి ఈఈ రమణారెడ్డి జే ఈ అల్తాఫ్ ను వెనకేసుకుంటూ వచ్చారు. ఇప్పుడు బియ్యం వ్యవహారం రచ్చకు తావివ్వడంతో ఆయన కూడా ఆత్మరక్షణలో పడ్డారు.

**చిక్కణ్ణయ్య చెరువునూ.. వదలని ఇరిగేషన్ అధికారులు..**

కనేకల్ మండలంలో ఇరిగేషన్ అధికారులు ఎంతకు దిగజారారంటే.. తాజాగా బయటపడుతున్న వ్యవహారాలు ముక్కున వేలేసుకునేలా చేస్తున్నాయి. కనేకల్ చెరువుగా చెప్పుకునే చిక్కనయ్య చెరువులో చేపలు పట్టుకునే వారి వద్ద నుండి ప్రతి నెల 60 కిలోల చేపలు లంచంగా వసూలు చేస్తున్నారంటే అతిశయోక్తి కాదు స్థానిక వర్గాలు అంటున్నాయి. ఇందుకు ఒక వ్యక్తిని నియమించుకొని అతని ద్వారా చేపలు వసూలు చేసి వాటాలు పంచుకునే వారిని తెలిసింది. ఇప్పుడు ఈ వాటాలో కూడా తేడాలు రావడంతో అధికారుల కంట్లో చేప ముల్లు దిగినంత పని అయింది. ఆ వ్యక్తి చేపల వాటాలు ఇవ్వకపోవడం పట్ల కూడా కార్యాలయ సిబ్బంది ఆగ్రహం వ్యక్తం చేయడం.. డిఈ మద్దిలేటి జోక్యం చేసుకొని పంచాయతీ చేయడం వంటి చర్యలు చకచక జరిగిపోయాయి. ఏదేమైనా.. రైతుల వద్ద బియ్యాన్ని.. మత్స్యకారుల వద్ద చేపలను వదలని కనేకల్ ఇరిగేషన్ అధికారుల వర్క్ కమిట్మెంట్కు కొలబద్ధగా నిలుస్తోందని మండల ప్రజలు మండిపడుతున్నారు.

### అంతా అవాస్తవం..

కనేకల్ ఇరిగేషన్ కార్యాలయంలో అధికారులు సిబ్బంది మధ్య వాగ్వివాదం జరిగిన నేపథ్యంలో దారి మళ్లిన 150 బస్తాల బియ్యం, 60 కిలోల చేపల వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. దీంతో ఇరిగేషన్ శాఖ ఈఈ రమణారెడ్డిని మేజర్ న్యూస్ వివరణ కోరగా.. ఆయన వాగ్వివాదానికి దిగే ప్రయత్నం చేశారు. జరిగిన విషయం వాస్తవం కాదా? మీ దృష్టికి వచ్చిందా లేదా? అందుకు వివరణ ఇవ్వండని కోరితే.. అంతా అవాస్తవమంటూ మండిపడ్డారు. జేఈ అల్తాఫ్ గత కొంతకాలంగా స్థానచలనం లేకుండా ఉన్నారని తెలిసింది. 20 ఏళ్లు ఇక్కడే ఉంటానని చెబుతున్నారు. ఇది నిజమా అని అడగగా.. అల్తాఫ్ ను వెనకేసుకొచ్చే విధంగా ఆయన ఒక్కరే ఇలా ఉంటున్నారా... ఎంతోమంది ఉన్నారని జనరల్లైజేషన్ చేసే ప్రయత్నం చేశారు.● **ఈఈ రమణారెడ్డి**

## బ్రహ్మ గరుడ వాహనంపై ఖాద్రి లక్ష్మీ నృసింహుడు

మొదటి పేజీ తరువాయి

గరుడొత్సవానికి గొల్లాపురం తిమ్మమ్మ, బేరిపుటక పాపయ్య బ్రదర్స్, కుటాగుళ్ల బేరి వర్తకులు ఉభయ దారులకు వ్యవహ రించారు. కాగా బ్రహ్మ గరుడ వాహనంపై స్వామి వారిని తూర్పు రాజగోపురం కిందికు తీసుకొచ్చిన ఆచార రిత్వికులు అక్కడ శ్రీవారికి మహా మంగళహారతి ఇచ్చారు. స్వామి కాపులు వేలాదిగా తరలివచ్చి మహా మంగళహారతిని దర్శించుకుని గోవిం దా.. గోవిందా... అని శ్రీవారిని స్మరించు కున్నారు. కళ్ళు మిరమెట్ల గొలిపే విద్యుత్ దీప కాంతుల మధ్య బ్రహ్మ గరుడ వాహనంపై శ్రీవారు భక్తులకు కనువిందు చేశారు. స్వామి వారి ఊరేగింపు ముందు కళాకారులు వాయి ద్యాలు వాయిస్తూ ముందుకు సాగారు. శ్రీవారి ఊరేగింపులో భజన కళాకారులు భజనలు చేస్తూ భక్తు లను ఆనందింప చేశారు. ఆలయ సహాయ కమిషనర్ వెండిదండి శ్రీనివా సరెడ్డి ,కమిటీ సభ్యులు అధికారులు శ్రీవారి సేవలో తరించారు. శ్రీవారిని దర్శించుకునేందుకు కదిరి ప్రాంతం తో పాటు కర్ణాటక నుంచి వేలాదిగా భక్తులు తరలి రావడం జరిగింది. ఆలయ పరిసరాలు భక్తులతో కిటికిటిలాడాయి. భక్తులకు ఇబ్బందులు లేకుండా కదిరి డిఎస్పి శ్రీలత పర్యవేక్షణలో పోలీస్ సిబ్బంది బందోబస్తు చర్యలు చేపట్టారు.



తలనీలాల సమర్పణకు పోటెత్తిన భక్తులు శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో బ్రహ్మ గరిడోత్సవానికి విశిష్ట ప్రాధాన్యత ఉంది. బ్రహ్మ గరుడ ఉత్సవంను కదిరి పౌర్ణమిగా ఇలవేల్పు లు భావిస్తారు. కదిరి పౌర్ణమి సందర్భంగా ఇలవేల్పులు ఉపవాస దీక్షలతో శ్రీవారిని దర్శించుకోవడంతోపాటు.. తలనీలాలు సమర్పించడానికి తరలి రావడంతో కళ్యాణకట్ట భక్తులతో క్రిక్కిరిసింది.

## నివాళులర్పించిన చెన్నకేశవరెడ్డి



**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం పామిడి మండలం సొరకాయలు పాట గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం ఆలియాస్ సుబ్బు రోడ్డు ప్రమాదంలో మరణించిన సంగతి తెలిసినదే. అందులో భాగంగానే సుబ్బు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మంచికి మారుపేరుగా ఉన్నటువంటి సుబ్బు మరణించడం చాలా దురదృష్టం ఎవరు పిలిచినా ఆప్యాయంగా మాట్లాడే వాడన్నారు. నివాళులర్పించిన వారిలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కత్తిరమల సర్కారుపల్లి సర్పంచ్ నాగేశ్వర్ రెడ్డి తదితరులు నివాళులర్పించారు.

## కార్యకర్తలతో ఎమ్మెల్యే వెంకట్రాంరెడ్డి ముఖాముఖి



**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు శాసనసభ్యులు వెంకటరామిరెడ్డి ఆదివారం పామిడి పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పలు వార్డుల నందు కార్యకర్తలతో ముఖాముఖి కార్యక్రమం చేపట్టారు. 2019లో ఎన్నికలకు మనమందరం కలిసికట్టుగా మీకు అన్ని విధాల చేస్తామని ఆరోజు చెప్పాము చెప్పడానికి మన ఏ పని చెప్పినా మన నాయకుడు చేస్తాడనే ధీమాతోనే ముందుకెళుతున్నాము. అన్ని విధాల మన నియోజకవర్గ అభివృద్ధి చెందిందంటే మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసిన పథకాలు ప్రతి గ్రామంలో ఏదో ఒక చీమ పథకం అందాయి గనుక మనమందరం కలిసికట్టుగా సైనికుల్లా పనిచేస్తే విజయం సాధిస్తాం. ఏవైనా చిన్న చిన్న పొరపాట్లు ఉన్నా మనం కుటుంబ సభ్యులు గనుక ముందుకెళ్లాలని పామిడి మండల ఇన్చార్జ్ జానకి, రామిరెడ్డి, ఎంపీపీ మురళీమోహన్ రెడ్డి, ప్రజానాయకుడు కత్రిమల చెన్నకేశవరెడ్డి, శోభ, మధుసూదన రెడ్డి, సర్పంచులు, వార్డు ఇన్చార్జిలు, అబ్జర్వర్లు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా పార్శిల్ సర్వీస్ కార్యాలయాలలో పోలీసుల ఆకస్మిక తనిఖీలు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఎన్నికల వేళ... జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బు రాజన్ ఆదేశాలతో జిల్లా కేంద్రంతో పాటు మున్సిపల్ పట్టణాలలో ఉన్న పార్శిల్ సర్వీస్ కార్యాలయాలు, గోదాముల్లో ఆయా పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. నవత, ఎస్ఆర్ ఎంటి, టి.వి.ఎస్, బిఎంపిఎస్ లతో పాటు ఆర్టీసీ బస్టాండు రైల్వే స్టేషన్లలో ఉన్న పార్శిల్ సర్వీస్ కార్యాలయాలలో సోదాలు నిర్వహిం చారు. ప్రతీ పార్శిల్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎన్నికల తాయిలాలలో భాగంగా చీరలు, గడియారాలు మరియు మత్తు పదార్థాలు అక్రమంగా పార్శిల్ సర్వీస్ ద్వారా తరలించే అవకాశం ఉండటంతో వీటిని చెక్ పెట్టేందుకు తనిఖీలు కొనసాగాయి. ఓటర్లను ప్రలోభపెట్టే ఏ అవకాశాన్నైనా వదలకుండా పోలీసులు నిఘా పెట్టారు.

# ఘనంగా మట్టల ఆదివారం



**అనంతపురం, మేజర్ న్యూస్ :** పామిడి మండలంలోని పలు చర్చీలతో పాటు పట్టణంలోని సీఎస్ఐ చర్చీలో ఆదివారం మట్టలాదివారంను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక సీఎస్ఐ చర్చీలో సెక్రెటరీ పదదేశి విజయశేఖర్రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాస్టరమ్మ సువర్ణ క్రైస్తవులను ఉద్దేశించి ప్రసంగించారు. పాపులను రక్షించుటకు క్రీస్తుయేసు ఈలోకానికి వచ్చాడన్నారు. సర్వమానవ పాప పరిహారార్థం క్రీస్తు సిలువలో తన ప్రాణం త్యజించడానికి ఈలోకానికి రిక్తుడిగా రావడం జరిగిందన్నారు. శుభ శుక్రవారం (గుడ్ ఫ్రైడే)కు ముందు క్రీస్తు యెరూషలేములోనికి ప్రవేశిస్తారన్నారు. ఈ సందర్భంగా యేసుక్రీస్తు ప్రభువును యెరూషలేము నివాసులు ఖర్జూరపు మట్టలతో స్వాగతిస్తూ విజయోత్సవర్యాలీ నిర్వహిస్తారన్నారు. సంతోషము, సమాధానం, ఉల్లాసం, ఆనందం, రక్షణ, నీతిన్యాయం, విజయం ఇచ్చే క్రీస్తు ఆగమనాన్ని క్రైస్తవులు మట్టలాదివారంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. అంతకుముందు క్రైస్తవులు మట్టలు చేతబూని కీర్తనలు ఆలపిస్తూ ఆలయం చుట్టూ ముమ్మారు ప్రదర్శలు చేశారు. ఈ ఆరాధన కార్యక్రమంలో చర్చీ సెక్రెటరీ పరదేశి విజయశేఖర్రాజు, చర్చీసభ్యులు వీరయ్య, జయరాజు, జకరయ్య, అబ్రహాం, రత్నరాజు, దేవదాసు, పీటర్ విజయ్, రూబేన్, కరుణాకర్, బుజ్జిబాబు, రాజు, రత్నబాబు, ప్రభాకర్, ప్రసాద్, రజని, చంద్రకళ, సుశీలమ్మ, ప్రిస్కిల్లా, శాంతమ్మ, మాణిక్యమ్మ, మెర్సీషారోన్, మహిమ, వాణి, రేచెల్, జ్యోతి, రమాదేవి, అంజలి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ అభ్యర్థి బికే పార్థసారధిని కలిసిన ఏపీ కురువ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.కె మల్లికార్జున



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** తేదేపా సీనియర్ నాయకుడు బికే పార్థసారధికి ఎంపీ టికెట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కేటాయించడంతో కనేకల్ తెదేపా సీనియర్ నాయకుడు కురువ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు హనకన హాల్ ఎస్.కె మల్లికార్జున అనంతపురం నందు బి.కె పార్థసారథి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కురువ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్కే మల్లికార్జున మాట్లాడుతూ రాష్ట్రంలోనే బీసీలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చిన పార్టీ ఏదైనా ఉందంటే అది తెలుగుదేశం పార్టీనే అన్నారు. కురుబలకు ఎంపీ టికెట్ కేటాయించినందుకు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియ జేశారు. బీసీ కులాలను రాజకీయాల వైపు నడిపించిందే స్వర్గీయ తారక రామారావు అన్నారు. నేడు చంద్రబాబు హయాంలో కూడా తెలుగుదేశం పార్టీలో బీసీలకు పెద్దపీట వేశారన్నారు. తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ కూటమి వలనే కొందరు కొన్ని స్థానాలను వదులుకోవలసి వచ్చింది అన్నారు. తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు అందరూ 2024 లో కూటమి విజయానికి ప్రతి ఒక్కరు సైనికులుగా పని చేయాల్సి ఉందన్నారు. కురువ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు హోదా లోనే కాక కనేకల్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులుగా పనిచేసే ఎంపీపీ గాను, మార్కెట్ యార్డ్ చైర్మన్ గాను సేవలందించి సీనియర్ ఎస్కే మల్లికార్జున నాయకుడుగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎం వెంకటేష్, యువరాజ్, నితీష్, కణేకల్ సొల్లాపురం కే నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పేరూరు ప్రాజెక్టుకు నీరు అందించడమే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి



కర్ణాటక నుంచి నీరు తెచ్చామని గొప్పలు చెప్పుకుంటూ ఐదేళ్లు కాలం గడిపారని అన్నారు. కనీసం వర్షానికి డ్యాం నిండితే ఆ నీటిని కూడా రైతులకు సక్రమంగా అందించలేని దుస్థితిలో వైసీపీ పాలన ఉందని విమర్శలు చేశారు. పేరూరు ప్రాజెక్టుకు నీరు అందించే క్రమంలో భూములు ఇచ్చిన రైతులందరికీ ప్రస్తుత ధర ప్రకారం పరిహారం కచ్చితంగా చెల్లిస్తామని ఆమె స్పష్టం చేశారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరుల వల్ల చాలామంది ఇబ్బందులు పడ్డారని కనీసం సొంత పార్టీ నాయకులకు కూడా వారు న్యాయం చేయలేదని విమర్శలు చేశారు...

### మద్దెలచెరువు గ్రామంలో కవ్వింపు చర్యలు

ఎన్నికల ప్రచారంలో భాగంగా పరిటాల సునీత మద్దలచెరువు గ్రామానికి వెళ్లగా అక్కడ వైసిపి నాయకులు కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. ప్రచార రథం వస్తుండగా కొందరు యువకులు మద్యం సేవించి వైసిపి జెండాలు పట్టుకొని అడ్డు తగిలారు. ఈలలు వేస్తూ కవ్వింపు చర్యలకు దిగారు అక్కడే ఉన్న పోలీసులు వారిని అడ్డుకోకపోగా టిడిపి నాయకులను అక్కడి నుంచి వెళ్లిపోవాలంటూ హెచ్చరించారు. పైగా టిడిపి నాయకులు శాంతియుతంగా ప్రచారం చేస్తున్న వీడియోలను తీస్తూ బెదిరింపులకు పాల్పడ్డారు. వెనుక ప్రచార రథంపై వస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత ఈ విషయం తెలుసుకొని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కొందరు నాయకులు యువకులకు మద్యం తాపి ఇలా రెచ్చగొడుతున్నారని ధైర్యం ఉంటే వారే ముందుకు రావాలంటూ సవాల్ విసిరారు. అసలు మద్దలచెరువు గ్రామాన్ని ఎవరు అభివృద్ధి చేశారో ఒకసారి తెలుసుకోవాలన్నారు. ఇలా కవ్వింపు చేయడానికి పాల్పడుతున్న వారు కనీసం ఎమ్మెల్యే పక్కన కూర్చోగలరా అని నిలదీశారు. తాము అధికారంలో ఉన్నప్పుడు మేము ఇలానే చేసి ఉండి ఉంటే మీరంతా ఎక్కడ ఉండే వారిని ప్రశ్నించారు. వైసిపి నాయకులు ఇలా కవ్వింపు చర్యలకు పాల్పడుతుంటే పోలీసులు వారిని అడ్డుకోకపోగా.. మా కార్యకర్తలను హెచ్చరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మమ్మల్ని వీడియో తీసి ఏం చేస్తారని ప్రశ్నించారు. దీనిపై జిల్లా ఎస్పీకి ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరులు ఓటమి భయంతో ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. కచ్చితంగా అధికారంలోకి వచ్చిన తర్వాత దీనికి మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు....

### చేనేత కుటుంబం ఆత్మహత్యకు వైసీపీనే కారణం

వైసీపీ ప్రభుత్వ దాష్టీకానికి చేనేత కుటుంబం బలైందని, రెవెన్యూ సిబ్బంది ద్వారా వైసీపీ నాయకులు చేసిన అధికారిక కబ్జా నిండు కుటుంబం ఉసురుతీసిందని పరిటాల సునీత అన్నారు. రాజంపేట నియోజకవర్గం, ఒంటిమిట్ట మండలం, కొత్త మాధవరం గ్రామానికి చెందిన పాల సుబ్బారావు, భార్య పద్మావతి, చిన్న కుమార్తె వినయ ఆత్మహత్యకు పాల్పడటం బాధాకరమన్నారు. నీ సొంత జిల్లాలోనే పేదల భూములు లాగేసుకుంటున్నారంటే ఇక రాష్ట్రంలో పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చన్నారు. రికార్డుల్లో పేర్లు మార్చిన వైసీపీ భూబకాసురులతో పోరాడలేక పేద చేనేత కుటుంబం బలవంతంగా ప్రాణాలు తీసుకుందన్నారు. ఈ దారుణంపై ఏం సమాధానం చెప్తావు జగన్ అని ప్రశ్నించారు. సొంత జిల్లాలో చోటుచేసుకున్న ఈ అమానవీయ ఘటనపై జగన్ తక్షణమే స్పందించాలని.. దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొన్నాళ్ల క్రితం జగన్ సొంత జిల్లా కడపలో నందం సుబ్బయ్య అనే పద్మశాలీ నేతను అత్యంత దారుణంగా చంపేశారన్నారు. నేటికీ నిందితులపై చర్యల్లేవని ఇప్పుడు మరో దారుణానికి ఒడిగట్టారన్నారు. వచ్చే ఎన్నికల్లో బడుగు, బలహీన వర్గాలు జగన్ రెడ్డికి బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.

# టిడిపిలో భారీ చేరికలు

### అమిలినేని సురేంద్రబాబు నేతృత్వంలో 50 కుటుంబాలు టిడిపిలో చేరిక

### రానున్నది ప్రజా ప్రభుత్వం



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని కళ్యాణదుర్గం మండలం హులికల్లు గ్రామంలో వైయస్సార్సీపీకి భారీ నష్టం వాటిల్లింది. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు నేతృత్వంలో 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. దీంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి భారీ నష్టం వాటిల్లింది. తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రభుత్వాన్ని త్వరలో స్థాపిస్తుందని ప్రజలలో ప్రత్యేక నమ్మకాన్ని కలిగించుకున్నట్లు భారీ చేరికలే నిదర్శనమని కొనియాడారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి అమిలినేని సురేంద్రబాబు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల ద్వారా రాష్ట్రాన్ని సుభిక్షం చేసేందుకు పెద్దఎత్తున మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఉమ్మడి అభ్యర్థిత్వంతో ప్రజల ముందుకు వెళ్తుంటే ప్రజలు సాదర స్వాగతం పలికి భారీ విజయాన్ని అందించేందుకు ఎదురుచూస్తున్నారని తెలిపారు. అత్యంత వెనుకబడిన ప్రాంతమైన కళ్యాణదుర్గం నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తన ప్రత్యేక కృషి ఉంటుందని ప్రజలకు తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి భారీ విజయాన్ని అందించాలని కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలియజేశారు. పార్టీ కోసం సైనికుల్లా పనిచేసే పార్టీ విజయానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఘనంగా టిడిపి నాయకుడు జన్మదిన వేడుకలు

**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండలం టిడిపి సీనియర్ నాయకుడు నంబర్ వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపా ల్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టిడిపి ఆఫీస్ వద్ద మహిళలు భారీ ఎత్తున పాల్గొని చవ్వా గోపాల్ రెడ్డి కేక్ కట్ చేసి అనంతరం కార్యకర్తలు తమ వంతుగా శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం భారీ ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ నాయుడు దడియాల ఆదినారాయణ, తాండ్ర విక్రమ్, ఎస్సీ సెల్ కన్వీనర్ గండికోట లక్ష్మీనారాయణ, బొట్టుశేఖర్, ఈపి ఫైబర్ నెట్వర్క్ ఇన్చార్జి అలవ కొండ చందు, టిడిపి మండల పట్టణ అధ్యక్షుడు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్టలో కుటుంబ సభ్యుల ఆత్మహత్య.. ప్రభుత్వ హత్యలే : బండారు శ్రావణిశ్రీ



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** కడప జిల్లా ఒంటిమిట్ట మండలంలో వైసీపీ నేతల భూ దాహానికి బలైన చేనేత కుటుంబ సభ్యుల ఆత్మహత్య ప్రభుత్వ హత్యేనని బండారు శ్రావణి శ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భముగా శ్రావణి శ్రీ మాట్లాడుతూ నిరుపేద కుటుంబం 3 ఎకరాల భూమి కోసం వైసిపి గూండా నేతలతో పోరాడలేక బీసీ కుటుంబం ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధను కలగ చేస్తున్నది. రెవెన్యూ అధికారులు వైసీపీ గూండాలకు వత్తాసు పలకడం చూస్తుంటే, ఎన్నికలు సజావుగా జరిగే అవకాశం లేదనిపిస్తుంది. ముఖ్యమంత్రి జగన్ సభా వేదికలపై నా బీసీలు అని చెప్తూ బీసీలపై దౌర్జన్యాలు, హత్యలు జరుగుతున్న ఏమాత్రం పట్టించు కోకుండా మౌనంగా ఉండడం ప్రజాకంతక ముఖ్యమంత్రిగా భావించవచ్చు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎన్నో కుటుంబాలు వైసీపీ నేతల భూ కబ్జాలకు, భూదాహానికి బలైనాయి. చేనేత కుటుంబం మరణానికి కారణమైన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సొంత జిల్లాలో ప్రజలపై దారుణాలు జరుగుతుంటే ఏమాత్రం స్పందించకుండా ముఖ్యమంత్రి జగన్ మౌనంగా ఉండటం వెనుక ఇంకా ఎన్ని కుట్రలు ఎన్నికలలోపు చేస్తారని ఆందోళన కలుగుతున్నదని అన్నారు. రాష్ట్ర డిజిపి గారు స్పందించి నిందితులకు కఠిన శిక్షలు పడేలాగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించిన టిడిపి నాయకులు



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఈ నెల 28న జరిగే చంద్రబాబు బహిరంగ సభను విజయవంతంగా నిర్వహించాలని ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరస నాయుడు, టిడిపి రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి కాటప్ప గారి రామలింగారెడ్డి, పార్లమెంట్ ఉపాధ్యక్షుడు పసుపల హనుమంత రెడ్డి, శ్రీధర్ బాబు, మండల కన్వీనర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు హోలీ పండుగ..

### అమిలినేని తనయుడు యశ్వంత్ ను ఆహ్వానించిన తెలుగుదేశం పార్టీ వీర మహిళలు

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం పరిధిలోని బ్రహ్మాసముద్రం మండలం బొమ్మగానపల్లి వివిధ గ్రామాలకు చెందిన తెలుగు వీర మహిళలు సోమవారం జరుగుతున్న హోలీ పండుగకు రావాల్సిందిగా పార్టీ అభిమాన మహిళలు అమిలినేని తనయుడు యశ్వంత్ ను ప్రేమానురాగాలతో హోలీ పండుగకు వచ్చి సంతోషంగా జరుపుకుందామని ఈ సందర్భంగా బొమ్మగానపల్లి తెలుగు వీరనారీమణులు కోరారు. దీనికి స్పందించిన అమ్మిలినేని తనయుడు యశ్వంత్ స్పందిస్తూ నాన్న అమలినేని సురేంద్రబాబు కళ్యాణదుర్గాన్ని ఎంచుకొని దుర్గాన్ని అభివృద్ధి బాటలో తీసుకుపోయేందుకు మీ ముందుకు వచ్చాడని అటువంటి ది ప్రేమతో మీరు ఆహ్వానిస్తే మీ కుటుంబ సభ్యులలో ఒకడిగా ఉంటూ మా కుటుంబం తరపున ఎప్పుడు మేము ప్రేమతో ఆదరిస్తున్న మీ అభిమానాన్ని ఎల్లప్పుడూ ఇదే ప్రేమ అనుబంధంతో కొనసాగించే విధంగా దేవుడు ఎల్లవేళలా ఆశీర్వదించాలని ఆ దేవుని కోరుకుంటూ అదేవిధంగా కళ్యాణదుర్గం నియోజకవర్గం ప్రజల ఆదరాభిమానాలు ఎల్లప్పుడూ మీ ఆశీర్వాదంతో ఉంటూ ని ఆశీర్వాదమే శిరోధారంగా అమలు నేనికి దుర్గం ప్రజలు ఆశీర్వదించే విధంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం టిడిపి ఉమ్మడి పార్టీ అభ్యర్థిగా అమలినేనినీ ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అంతే విధంగా చంద్రబాబు సారథంలో మీ ఆదర విమానాలతో పార్టీని గెలిపించుకుందామని యశ్వంత్ మహిళను ఉద్దేశించి తెలియజేశారు. అయితే కళ్యాణదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ అభిమానులు పార్టీ శ్రేణులు ఆదరిస్తున్న తీరును బట్టి మా అమిలినేని కుటుంబం చలించిపోయే విధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకు వెళ్ళే విధంగా తగు చర్యలు తీసుకుంటామని ఈ నియోజకవర్గ ప్రజల ప్రేమ అనుభవాన్ని ఎప్పటికీ మర్చిపోమని ఈ సందర్భంగా మహిళల ఉద్దేశించి వారికి సవినియంగా విజ్ఞప్తి చేశారు. ప్రేమతో మీ కుటుంబ సభ్యుడిగా ఉన్న మా అమలు లేని వర్గాన్ని హోలీ పండగకు ఆహ్వానించడం పట్ల ఆయన ప్రతిస్పందిస్తూ ఎక్కువ అభిమానాన్ని చాటుకున్నారు.

# వైసీపీతోనే అన్ని వర్గాలకు న్యాయం..

• మళ్లీ సీఎం జగన్‌ను ముఖ్యమంత్రి చేసుకుందాం... • కూర్ని ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే అనంత...



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



మాట్లాడుతున్న వైసిపి బీసీ సెల్ రాయలసీమ జోనల్ ఇన్చార్జ్ బీసీ రమేష్ గౌడ్

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని, కావున మరోమారు ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అనంత అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నగరంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేతోపాటు వైసీపీ బీసీ సెల్ రాయలసీమ జోనల్ ఇన్‌ఛార్జ్ బీసీ రమేశ్ గౌడ్, రూరల్ సర్పంచ్ ఉదయశంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. కూర్ని అభివృద్ధి కోసం, పేద వర్గాల పార్టీ వైసీపీని అధికారంలోకి తీసుకురావాలన్నారు. కూర్ని కులస్తుల సమస్యలేవైనా తన సహకారం అందిస్తామన్నారు. రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత బీసీలకు అండగా నిలిచింది రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని పేర్కొన్నారు. రాజకీయాల్లో బీసీలకు పెద్దపీట వేసి అనేక పదవులు కట్టబెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు బీసీలను అగౌరపరిచారని, అనేక ఇబ్బందులకు గురిచేశారన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలందరూ కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలన్నారు. అలాగే వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని తెలియజేశారు.

కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సంపంగి గోవర్ధన్, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ ఫయాజ్ బాషా, జోగి రాజేంద్ర, కూర్ని సంఘం అధ్యక్షులు మహాదేవ ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ రఘు, బీసీ నాయకులు శ్యామ్, చంద్ర శేఖర్, కాశన్న, లోక్‌నాథ్, ముకుందప్ప, రామకృష్ణ, విజయ్ కుమార్, మోహన్, రామచంద్ర, శ్రీహరి, చంద్రశేఖర్, సోమశేఖర్, శివ ప్రసాద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.





## వెల్లువలా తెలుగుదేశం పార్టీలో చేరికలు

- రోజురోజుకు పెరుగుతున్న ఆదరణ
- పార్టీ శ్రేణుల బలోపేతమే లక్ష్యం
- తెలుగుదేశం పార్టీలోకి చేరికలే చేరికలు
- రాప్తాడులో వైసీపీకి కోలుకోలేని దెబ్బ
- తెలుగుదేశం పార్టీ వైపు క్యూ కడుతున్న నాయకులు
- తాజాగా చెన్నేకొత్తపల్లి, ఆత్మకూరు మండలాల నుంచి 65కుటుంబాల చేరికలు
- ఎన్నికల టైం కి ప్రకాష్ రెడ్డి వెంబడి ఎవరూ ఉండరు
- వైసీపీ కథ ఎప్పుడో ముగిసింది.. మాజీ మంత్రి పరిటాల సునీత

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** ఎన్నికల సమయానికి రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి వెంట ఆ పార్టీ నాయకులు ఎవరు ఉండే పరిస్థితి కనిపించడం లేదని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ నుంచి టిడిపిలోకి చేరికలు కొనసాగుతున్నాయి. ప్రతిరోజు ఎక్కడో ఒకచోట నాయకులు వైసీపీ నుంచి టిడిపిలోకి వస్తున్నారు. తాజాగా చెన్నేకొత్తపల్లి, ఆత్మకూరు మండలాలకు చెందిన వైసిపి నాయకులు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీలోకి చేరారు. రామగిరి మండలం వెంకటాపురంలోని మాజీ మంత్రి పరిటాల సునీత నివాసంలో ఈ చేరికలు జరిగాయి. పార్టీలోకి వచ్చిన వారందరికీ కండువాలు కప్పి సాధరంగా సునీత ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీలో తమకు ఎలాంటి గుర్తింపు లేదని పైగా నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని విమర్శించారు. అక్కడ కొందరు నాయకులు పెత్తనం సాగుతోందని.. సామాన్యులకు ఎలాంటి ప్రాధాన్యత లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధి పరిటాల సునీతతోనే సాధ్యమని వారు అభిప్రాయపడ్డారు. అందుకే తమ పార్టీలోకి చేరినట్లు వారు స్పష్టం చేశారు. మరోవైపు మాజీ మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గంలో వైసిపి కథ ఎప్పుడో ముగిసిందని అన్నారు.

కేవలం వారు డిపాజిట్లు దక్కించుకునే ప్రయత్నం మాత్రమే చేస్తున్నారని అన్నారు ముఖ్యంగా ఆ పార్టీ నాయకులే వారి వెంబడి నడవటం లేదని సునీత అన్నారు. ఇంకా రానున్న రోజుల్లో చేరికలు భారీగా ఉంటాయని ఆమె స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీలోకి రావాలనుకున్న వారెవరైనా ధైర్యంగా రావచ్చు అని ఆమె భరోసా ఇచ్చారు. పార్టీలోకి చేరిన వారి వివరాలు ఇలా ఉన్నాయి..

చెన్నేకొత్తపల్లి మండలం, వెంకటంపల్లి, ఆమిదాలకుంట, చెన్నేకొత్తపల్లి గ్రామాలకు చెందిన 54 కుటుంబాల వారు పార్టీలో చేరారు. పార్టీలోకి చేరిన వారిలో వెంకటంపల్లి గ్రామం నుంచి చిన్న ముత్యాల రెడ్డి, సి.మోహన్ రెడ్డి, హెచ్. రామాంజనేయులు, జి.నాగరాజు, బి.సుబ్బారాయుడు, బి.ముత్యాలమ్మ, ఎస్.మూర్తి, ఎస్.చెన్నమ్మ, జి.శ్రీనివాసులు, ఎస్.నరేష్, సి.సుబ్బారెడ్డి, జి.లింగమయ్య, సి.వెంకట్రామిరెడ్డి, ఆమిదాల కుంట గ్రామం నుంచి శ్రీనివాస రెడ్డి, బాలకృష్ణా రెడ్డి, చెన్నేకొత్తపల్లి గ్రామం నుంచి కాన మద్దిలేటి, శ్రీరాములు, కాన సుబ్బారాయుడు, అన్వర్ భాష, నీలకంఠారెడ్డి, హరికృష్ణ, కేశవ, నరేష్, వెంకటస్వామి, లక్ష్మీదేవి, లక్ష్మి, రామాంజనేయులు, రామకృష్ణ, ప్రసాద్, డి.సురేష్, డి.ముత్యాలు, జి.మల్లి, అరుణ, వి. చింటూ, వి.సాయి, వి.శ్రీనివాసులు, వి.హరీష్, వి.హరి, వి.నారాయణ, కే.ప్రసాదు, కే.రామకృష్ణ, కపిలేపల్లి పోలన్న, కపిలేపల్లి పోతులయ్య, కుళ్లాయప్ప, పోలయ్య, ఎరుకల నాగయ్య, ఎరుకల నగేష్, లోకేష్, ఆనంద్, చంద్రమ్మ, వెంకట్రాముడు, నరేష్ మరియు ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన 11కుటుంబాల వారైన వడ్డే గోగుల సరళ, వడ్డే నగేష్, వి.సర్దానప్ప, వి.గోవిందు, వి.అనసూయమ్మ, వి.హనుమంతు, వి.ఓసూరప్ప, వి.తిమ్మయ్య, వి.వెంకటేష్, వి.నాగార్జున, వి.రామాంజనేయులు తదితరులు ఉన్నారు.

## గజేంద్ర వాహనంపై చెన్నకేశవులు

**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి స్వామివారికి అభిషేక అర్చన నిర్వహించి అనంతరం రాత్రి ఉత్సవ మూర్తి విగ్రహాలను పై ఉంచి పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. గజేంద్ర వాహనంపై భక్తులకు లక్ష్మీ చెన్నకేశవ స్వామి దర్శనమిచ్చారు.



## మాజీ మంత్రి పల్లె సమక్షంలో భారీగా టిడిపిలోకి చేరిక

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పెద్దగుట్లపల్లి, దాది రెడ్డిపల్లి, గొల్లపల్లిలలో వైసిపి కార్యకర్త లు పార్టీని వీడి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, జనసేన నియోజకవర్గ కన్వీనర్ పత్తి చంద్ర శేఖర్ సమక్షంలో ఆదివారం తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వీరికి ఆయా గ్రామాలలో మాజీ మంత్రి పల్లె తెదేపా కండువాలు, వేసి సాధారంగా ఆహ్వానించారు. పెద్దగుట్ల పల్లి గ్రామంలో 70 కుటుంబాల వారు, దాదిరెడ్డిపల్లిలో 25 కుటుంబాల వారు పార్టీలోకి చేరారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రి పల్లె మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే అందరికీ అభివృద్ధి జరుగుతుందని, ఇందులో భాగంగా త్వరలో జరగబోయే ఎన్నికల్లో సైకిల్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. జగన్ వల్ల రాష్ట్రానికి, శని పట్టుకుందని, ఆ శని పోయి, మన రాష్ట్రం అన్ని విధాలు గా చంద్రబాబు నాయుడు అభివృద్ధి చేస్తారని తెలిపారు. టిడిపి అధికారంలోకి వస్తే చదువుకున్న ప్రతి ఒక్కరికి15000 రూపా యలు వేస్తారని, అలాగే 50 సంవత్స రాల నిండిన , వారికి 4000 పింఛన్ ఇస్తుందని అలాగే ఆర్టీసీ బస్సుల్లో మహి ళలకు ఉచితంగా ప్రయా ణం కల్పిస్తుంద న్నారు. టిడిపి ప్రతి కార్యకర్త, నాయకులు చిత్తశుద్ధితో పనిచేసే, రాబోవు ఎన్నికల్లో, తెలుగుదేశం పార్టీని గెలిపించాల్సిన బాధ్య త మనందరిపై ఉంద న్నారు. అంతకు ముందు నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్ర మంలో మండల కన్వీనర్ జయచంద్ర, మాజీ జెడ్పిటిసి పిట్ట ఓబుల్ రెడ్డి, సర్పంచ్ శంకర్ రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాసులు, నాగేంద్ర, రాజారెడ్డి, బాబు రెడ్డి, రమణారెడ్డి, బ్రహ్మా నంద రెడ్డి, రామంజి, రమణ, కరుణాకర్ రెడ్డి, జనసేన నాయకులు మేకల ఈశ్వర్, చంద్ర, రమణ రెడ్డి, దివాకర్ రెడ్డి,, తుమ్మల మహబూబ్ బాషా, చిన్న రాయుడు , ఇర్ష ద్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణోత్సవం



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు మండల కేంద్రంలో శ్రీ కనుమ భూనీళ సమేత లక్ష్మీనరసింహ స్వామి ఆలయం నందు కల్యాణోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవం (తేరు) సందర్భంగా ఆలయ అర్చకులు ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీదేవి భూదేవి లకు కళ్యాణోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామస్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని శ్రీ కనుమ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణోత్సవం తిలకించారు. స్వామి వారి కళ్యాణోత్సవానికి వచ్చిన భక్తాదులకు రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో లడ్డు ప్రసాదం పంపిణీ చేయడం జరిగింది.

## ఇఫ్తార్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్

**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని 11వ వార్డ్ లో గల రైల్వే సుభాహానియ మజీ దులో ఆదివారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ లో వైఎస్ఆర్సిపి ఎమ్మె ల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ పాల్గొన్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఉదయం దాదాపు 5 గంటల నుండి రోజంతా ఉపవాస దీక్షలో ఉన్న మైనారిటీ సోదరులు సాయంత్రం ఆరున్నర గంటలకు దీక్షలు విర మించారు. ఉపవాస దీక్షల విరమించిన అనంతరం మసీదులో నిర్వహించిన రోజువారి ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయ కులు పరికి సాధిక్ భాష, మున్సిపల్ కౌన్సిలర్లు స్థానిక వైఎస్సార్సీపీ నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.










## పుట్టపర్తి పోలీస్ స్టేషన్ ఎదుట మృతదేహంతో బంధువుల ఆందోళన..

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లలకు న్యాయం చేయాలంటూ మృతదేహంతో బంధువులు పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన నిర్వహించారు. శనివారం మధ్యాహ్నం పుట్టపర్తి పట్టణంలోని శ్రీ సత్యసాయి ప్రైమరీ పాఠశాల వద్ద కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ప్రమాదంలో పుట్టపర్తి పట్టణానికి చెందిన హెూటల్ దామోదర్ నాయుడు మృతి చెం దాడు. ప్రమాదం జరిగిన వెంటనే సత్యసాయి జనరల్ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స నిర్వహించిన అనంతరం తీవ్రంగా గాయపడిన దామోదర్ నాయుడును చికిత్స నిమిత్తం బెంగళూరుకు వెళ్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందాడు. మృతదేహానికి ఆదివారం ఉదయం పెనుకొండలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం మృతదేహాన్ని ఆదివారం మధ్యాహ్నం పుట్టపర్తి అర్బన్ పోలీస్ స్టేషన్ ఎదుట ఉంచి మృతుడి బంధువులు స్నేహితులు ఆందోళన దిగారు. ప్రమాదం జరిగిన వెంటనే దామోదర్ నాయుడు మృతి చెందితే అర్బన్ సీఐ కొండారెడ్డి గాయపడిన వ్యక్తి ప్రాణంతో ఉన్నాడని బెంగళూరుకు తీసుకువెళ్లాలని పక్కదారి పట్టించారని ఇందుకు కారకుడైన సీఐ కొండారెడ్డి పై చర్యలు తీసుకోవాలని మృతుడి బంధువులు పోలీస్ స్టేషన్ ను ముట్టడించారు. పుట్టపర్తితో పాటు కమ్మవారి పల్లి గ్రామానికి చెందిన మృతుడి బంధువులు సోదరులు స్నేహితులు పెద్దఎత్తున తరలివచ్చి పోలీస్ స్టేషన్ ఎదుట రహదారిపై బైఠాయించడంతో దాదాపు మూడు గంటలపాటు ట్రాఫిక్ స్తంభించింది.

అర్బన్ సీఐ కొండారెడ్డి వచ్చి తమకు సమాధానం చెప్పాలని, ప్రమాదా నికి కారణమైన కారు యజమాని సీఐ కొండారెడ్డి సమీప బంధువు కావడంతో కేసును పక్కదారి పట్టించేలా ప్రయత్నిస్తున్నారని మృతి బంధువులు పెద్ద ఎత్తున ఆందోళన దిగారు. పుట్టపర్తి అర్బన్, రూరల్, బుక్కపట్నం పోలీసులతో పాటు స్పెషల్ పార్టీ పోలీసులు అక్కడికి చేరుకొని ఆందోళనకారులు స్టేషన్ లోకి వెళ్లకుండా అడ్డగించారు. పుట్టపర్తి రూరల్ సీఐ రామయ్య ఆందోళనకారులతో చర్చించినప్పటికీ ఫలితం లేకపోవడంతో డిఎస్పీ వాసుదేవన్ అక్కడికి చేరుకొని ఆందోళన కారులను సముదాయించారు. ఇంతలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను కోరారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డితో డిఎస్పీ వాసుదేవన్ మాట్లాడుతూ అనుకోకుండా ప్రమాదం జరిగిందని, ఈ ఘటనకు బాధ్యులైన వారిపై పోలీసు పరంగా చర్యలు తీసుకుంటామని, పోలీస్ స్టేషన్ ఎదుట మృతదేహం ఉంచి ఆందోళనకు దిగడం సరైనది కాదని, ఆందోళన కారులను సమదాయించాలని డిఎస్పీ కోరారు.

బాధిత కుటుంబానికి న్యాయం చేసే విధంగా చర్చిద్దామని ఎస్పీ పేర్కొనడంతో మృతదేహాన్ని అంత్యక్రియల కు తీసుకువెళ్లారు. ఆరు సంవత్సరాల క్రితం రహదారి ప్రమాదంలో తల్లి మృతి చెందగా, శనివారం జరిగిన ప్రమాదంలో తండ్రి మృతి చెందడంతో వారి పిల్లల ఆర్తనాదాలు అందరిని కలిసి వేసాయి.

## మభ్యపెట్టడం మానుకోండి.. తెదేపా అందరి పార్టీ..

**- ముస్లిం మైనారిటీ రాష్ట్ర నాయకుడు గౌస్ మొహిద్దీన్**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** జిల్లాలో వైసీపీ నాయకులు ముస్లింల ఐక్యవేదిక పేరుతో కరపత్రాలు వేసి ముస్లిం ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారని టిడిపి ముస్లిం మైనార్టీ రాష్ట్ర నాయకులు, గ్రంథాలయం మాజీ చైర్మన్ గౌస్ మొహిద్దీన్ అన్నారు. అనంతపురంలోని ఆయన కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పటి నుంచి అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేసిందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ముస్లిం మైనార్టీలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. దుల్హన్ పథకం, విదేశీ విద్య ఇతర అనేక సంక్షేమ పథకాలు అందించిందని గుర్తు చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ ఏమి చేసినా ఆంధ్రప్రదేశ్ ప్రజల అభివృద్ధి కోసమే చేస్తాం దన్నారు. ఇవాళ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అభివృద్ధిని 20 ఏళ్ల వెనక్కి పంపిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాల కోసమే, రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసమే ఇవాళ తెలుగుదేశం పార్టీ పొత్తు పెట్టుకున్న అంశాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ సెక్యులర్ భావాలతోనే ఉంటుందన్నారు. అనంతపురం నగరంలో ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి మసీదుల్లోకి వెళ్లి



ప్రచారం చేయడం సరికాదని హెచ్చరించారు. ఎలక్షన్ కమిషన్, జిల్లా అధికారులు ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఐదేళ్లలో ముస్లింల కోసం వైసిపి ప్రభుత్వం ఏ ఒక్క పథకానైన ప్రవేశపెట్టిందా అని ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. రాష్ట్ర ప్రజలంతా ఈ అంశాన్ని గుర్తించుకొని రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఆయన కోరారు.

## క్రికెట్ పోటీల్లో కదిరి టైటాన్స్ జట్టు విజయం

**కదిరి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఆదివారం జరిగిన క్రికెట్ పోటీ లలో మొదట బ్యాటిం గ్ చేసిన కదిరి లయన్స్ జట్టు రిషి బౌలింగ్ ( 7 వికెట్లు)ధాటికి, తేజశ్వని 3 వికెట్లు రాణించడం తో 136 పరుగులు చేసి అల్ అవుట్ అయ్యారు. సారథి సంతోష్ ఒక్కడే 30 పరుగులతో రాణించాడు. ఆ తరువాత బ్యాటింగ్ చేసిన టైటాన్స్ జట్టు యువన్ సాయి 41, రిషి 24, నవదీప్ 20 రాణించడంతో విజయం సాధించారు. సంతోష్, నవదీప్ చెరో 3 తాహిద్ 2 వికెట్లు తీశారు.



మ్యాచ్‌కు ముందు క్రీడాకారులు ఇటీవల మృతి చెందిన ఎస్ఎస్బీఎన్ సీనియర్ క్రీడాకారులు, కళాశాల పిడి చంద్రమోహన్, ఆకస్మిక మృతికి మౌనం పాటించి నివాళులర్పించారు.

# ఎంపీ అభ్యర్థికి ఘన స్వాగతం పలికిన టిడిపి నాయకులు

**-భారీ ర్యాలీ చేపట్టిన టిడిపి నాయకులు, కార్యకర్తలు**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు, హిందూపురం పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి బికే పార్థసారధికి పెనుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అపూర్వ స్వాగతం పలికారు. పెనుకొండ వై జంక్షన్ వద్ద నుండి జిల్లా టిడిపి కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు బి కే పార్థసారథి అభిమానులు బైకులు, కార్లలలో పాల్గొన్నారు. అనంతరం బికే పార్తసారథి మాట్లాడుతూ ఈ రోజు నా జీవితంలో మరచిపోలేని రోజు అని తెలిపారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు మొదట అనంతపురం పార్లమెంటు అభ్యర్థిగా ఖరారు చేశారు. అనంతరం నారా చంద్రబాబు నాయుడుకు హిందూపురం పార్లమెంటు, పెనుకొండ నియోజకవర్గమునకు నాకు ఉన్న అనుబంధాన్ని వివరించాను. గత 40 సంవత్సరాలుగా నన్ను నమ్ముకున్న క్యాడర్ ను కాపాడవలసిన బాధ్యత నా మీద ఉందని తెలిపాను. నా అభ్యర్థనను మన్నించి హిందూపురం పార్లమెంటు ఉమ్మడి అభ్యర్థిగా నన్ను ఎంపిక చేసినందుకు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. మీరు నాపైన చూపుతున్న అభిమానానికి ధన్యుడనన్నారు. నా కోసం పనిచేసే ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు అని, భవిష్యత్తులో మీ అందరినీ కాపాడుకొంటానని తెలిపారు.

# బాస్కెట్‌బాల్ క్రీడాభివృద్ధికి సేవలు అనన్యమైనవి

**- ధర్మంబా బాస్కెట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి వాయలపాడు హిదాయ తుల్లా**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్** : బాస్కెట్బాల్ క్రీడల అభివృద్ధికి అనన్యమైన సేవలను ఆత్మీయ ట్రస్ట్ వైస్ చైర్మన్ శక్తిపీ సూర్య ప్రకాష్ రెడ్డి చేసిన సేవలు మరుపు రానివని ధర్మంబా బాస్కెట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి వాయల్పాడు ఇదాయత్తుల్ల ,కోచ్ సంజయ్ తెలిపారు. ఈ సందర్భంగా సూర్యప్రకాశ్ రెడ్డి జన్మదిన వేడుకలను స్థానిక బాస్కెట్బాల్ కోర్టులో క్రీడాకారుల నడుమ కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం హిదాయత్తుళ్ళ ,సంజయ్ మాట్లాడుతూ బాస్కెట్బాల్ సిమెంట్ కోర్టు నిర్మాణానికి ఆరు లక్షల 95 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగిందని, అదేవిధంగా క్రీడాకారులకు బాస్కెట్బాల్ ను ఉచితంగా నేర్పించుటకు ఆత్మీయ ట్రస్ట్ ద్వారానే బాస్కెట్బాల్ కోచులను నియమించి, బాస్కెట్బాల్ క్రీడాభివృద్ధికి దోహదపడటం నిజంగా గర్వించదగ్గ విషయమని తెలిపారు. అటువంటి దాత యొక్క జన్మదిన వేడుకలు మా మధ్య నిర్వహించుకోవడం మాకెంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాస్కెట్బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# రాప్తాడు స్వతంత్ర అభ్యర్థిగా జిఎం. విజయకుమార్ రెడ్డి



**చెన్నేకొత్తపల్లి: మేజర్ న్యూస్** :రాప్తాడు నియోజకవర్గం స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా చెన్నేకొత్తపల్లి మండలం, ఆమిదాలకుంట గ్రామానికి చెందిన జిఎం విజయ కుమార్ రెడ్డి పోటీ చేయుచున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన నిరుద్యోగులు, రైతుల తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్నారు. అతని విద్యాభ్యాసం శ్రీకృష్ణదేవ రాయ విశ్వవిద్యాలయంలో సాగడంతో నిరుద్యోగుల కష్టాలు అలాగే చిన్నప్పటి నుంచి రైతులు పడుతున్న బాధలను కల్లారా చూసి గత ప్రభుత్వాలు తమ మోసపూరిత ప్రకటనలతో నిరుద్యోగులను, రైతులను మభ్యపెట్టి ఓట్లను దండుకొని గెలిచిన తర్వాత వారిని విస్మరించడం జరుగుతోంది. ఇలాంటి ప్రభుత్వాలకు బుద్ధి చెప్పడానికి నిరుద్యోగ, రైతులు సపోర్ట్ తో పోటీ చేయుచున్నట్లు తెలిపారు. రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో చదివినటువంటి అనేకమంది విద్యార్థులు, మిత్రులు మద్దతుతో పాటు నియోజ కవర్గంలోని తన బంధుజనం అధికంగా ఉండడంతో గట్టి పోటీ ఇచ్చే అవకాశాలు ముమ్మరంగా ఉన్నాయి.

# గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రౌడీషీటర్లు ఎవరైనా చిన్నపాటి గొడవలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని వన్టైన్ సిఐ సుబ్రహ్మణ్యం, టూటౌన్ సిఐ అశోక్ కుమార్లు తెలిపారు. పట్టణంలోని వన్టౌన్, టూటౌన్ పోలీస్ స్టేషన్లలో ఆదివారం రౌడీషీటర్లను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా రౌడీషీటర్లు ఎక్కడైనా, ఏ ప్రాంతంలోనైనా గొడవలు పడినా, గొడవలు సృష్టించేందుకు కారకులైనా వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రౌడీషీటర్లపై ఎప్పటికప్పుడు పోలీసుల నిఘా ఉంటుందన్నారు. మీరు ఏమి చేస్తున్నా ప్రత్యేక నిఘా పెట్టామని తెలిపారు. ఎవరూ గొడవలకు పాల్పడరాదని సూచించారు. అదేవిధంగా పట్టణ పరిధిలోని టీ కేఫ్ లు, డాబాలు, హెూటళ్లలో తనిఖీలు చేశామని తెలిపారు. టీకేఫ్ లలో ఎక్కువ మంది ప్రజలు కూర్చుని టీలు తాగుతూ మాట్లాడుతున్నారని ఇలా గుంపులు గుంపులుగా ఉండటం వల్ల రాజకీయంగా గొడవలు జరిగే ప్రమాదముందని అందుకే టీకేఫ్లలో ఎక్కువ మంది కూర్చోకుండా చూసుకోవాలని యజమానులను ఆదేశించామని తెలిపారు.

# ఏడుగురు పేకాటరాయుళ్లు అరెస్ట్



**లేపాక్షి మేజర్ న్యూస్ :-** మండల పరిధిలోని కుర్లపల్లి గ్రామంలో పేకాట ఆడుతున్న ఏడుగురుని అరెస్టు చేసి రూ 13300స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై గోపి తెలిపారు. విశ్వసనీ యవర్గాల సమాచారం మేరకు ఆదివారం నాడు కుర్లపల్లి గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్న సమయంలో దాడులు నిర్వహించి ఏడుగురుని పట్టుకున్నామన్నారు. వారి నుండి రూ.13300 స్వాధీనం చేసుకోవడంతో పాటు మూడు ద్విచక్ర వాహ నాలు ,ఒక కారు సీజ్ చేయడం జరిగిందన్నారు. వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు పంపడం జరిగిందని ఎస్సై గోపి తెలిపారు.

# ఆరోగ్య సమస్యతో యువతి ఆత్మహత్య



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** మండలంలోని ఓ యువతి అనారోగ్య సమస్యతో ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు బత్తలపల్లి మండలం కోడెకండ్ల గ్రామానికి చెందిన ఏకిలి చెన్నకేశవ నాయుడు భాగ్యలక్ష్మి దంపతుల కుమార్తె పూర్ణ వర్ధిని (17) కొంతకాలంగా అనారోగ్యతో బాధపడుతోందని ఆదివారం ఉదయం ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకుని చేసి చేసుకుంది తండ్రి చెన్నకేశవులు నాయుడు ఇంటికి వచ్చి చూడగా కుమార్తె ఫ్యానుకు వేలాడుతుండగా వెంటనే స్థానికులకు సహాయంతో కిందికి దించి బత్తలపల్లి ఆర్డిటి ఆసుపత్రికి తీసుకువెళ్లగా వైద్యులు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలు పూర్ణ వర్ధిని మదనపల్లిలోని ఎంజెఆర్ కళాశాలలో పాలిటెక్నిక్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. మృతురాలి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బత్తలపల్లి ఎస్సై శ్రీనివాసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పేద రైతు ఆలయ అభివృద్ధికి రూ.2.50లక్షల విరాళం



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిన్నపరెడ్డి పల్లి గ్రామం లో ఇటీవల దాతల సహకారంతో ఆంజనేయ స్వామి ఆలయాన్ని నిర్మించి ఆంజనేయస్వామి ప్రాణ ప్రతిష్ట యజ్ఞలు హెూమాలు కార్యక్రమాలు నిర్వహించారు ఈ యొక్క ఆలయనికి ఆర్చి ముఖ ద్వారం నిర్మించుటకు సుమారుగా 2.50లక్షల రూపాయలు ఖర్చు కాగల పనిని గ్రామానికి చెందిన వీర జిన్నప్ప తన యొక్క పెద్ద మనసుతో ముఖ ద్వారము నిర్మించుటకు ముందుకు రావడం ఖర్చులన్నీ మా కుటుంబం వారి భరిస్తారని తెలపడంతో ఆలయ కమిటీ వారు ఆదివారం ఆయనను దాతృత్వం చాటిన ధాతకు దేవాలయంలో చిరు సన్మానం చేశారు. ఆయన చిన్న వ్యవసాయదారుడు ఇటువంటి దాతలు ముందుకు రావడం వలన ఆలయాలు అభివృద్ధి చెందుతాయని అలాగే గ్రామాభివృద్ధి కూడా బాగా ఉంటుందని రాష్ట్ర వైయస్సార్సీపి లీగల్ సెల్ జాయింట్ సెక్రెటరీ నాగరాజు, ఆయన యొక్క సేవలను కొనియాడారు. దాతృత్వము చేయడానికి సహాయం చేయడానికి మంచి మనసు ఉండాలని వీరజీన్నప్ప, రైతుగా పనిచేస్తూ తనకు తోచిన సహాయాన్ని దేవాలయం అభివృద్ధి కోసం ఊరి కోసం సేవ చేయడం శుభపరిణామం అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాము, అమర్, నాగేంద్ర, వెంకటేష్ గౌడ్, రామాంజనేయులు, గ్రామ ఆంజనేయస్వామి అభివృద్ధి కమిటీ వారు పాల్గొన్నారు.

# టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని పందిపర్తిలో టీడీపీ కు చెందిన 10కుటుంబాలు ఆదివారం వైసిపి సమన్వయ కర్త, ఎమ్మెల్యే అభ్యర్థి ఉషా శ్రీ చరణ్ సమక్షంలో వైఎస్సార్సీపీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ కోసం కష్టపడి పని చేసే ప్రతి ఒక్కరికీ భవిష్యత్తులో తగిన అవకాశాలు కల్పిస్తామని ఆమె హామీ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీ తో తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మాజీ మండల కన్వీనర్ వెంకట రత్నం, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గజేంద్ర, సర్పంచ్ ఎర్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**- కన్వీనర్ సాంబశివుడు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పాండురంగ స్వామి దేవాలయంలో శ్రీ సత్య సాయి భజన మండలి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో నారాయణ సేవలో భాగంగా వైద్యులచే 300 మంది రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అదేవిధంగా 450 మందికి అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఇటువంటి కార్యక్రమాల నిర్వహణ పుట్టపర్తి బాబా ఆశీస్సులతో నిర్వహిస్తున్నామని కన్వీనర్లు తెలిపారు. మానవసేవే మాధవసేవ అన్న స్ఫూర్తితో తాము ఈ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. పేద ప్రజలను అనాథలను వివిధ రూపాలలో ఆదుకున్నప్పుడే మానవతా విలువలు పెరుగుతాయని, మానవ జన్మకు సార్థకం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ సాంబశివుడు, వెంకటేశులు, నాగిరెడ్డి, బండ్లపల్లి బదిరీ, శేషాచారి, కాకుమాని విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత..

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఎదురుదొన పంచా యతీ యాదల వాండ్ల పల్లి నందు అక్రమ ఇసుక ట్రాక్టర్ ను పట్టు కొన్నట్లు ఎస్ ఐ శ్రీధర్ తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు ఎస్సై శ్రీధర్ కు సమాచారం రావ డంతో శనివారం సాయంకాలం యాదల వాండ్ల పల్లి ప్రాంతంలో ఎటువంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా ఇసుక తోలుతుండగా పట్టుకొని కేస్ నమోదు చేయడం జరిగింద న్నారు. ఈ కార్యక్ర మంలో పోలీసులు పాల్గొన్నారు.

## 200 లీటర్ల నాటు సారా ఊట ధ్వంసం



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పెడబల్లి పంచాయ తీ నల్లగుట్ట పల్లి తండా లో కార్డెన్ షర్చ్ లో భాగంగా ఆదివారం నల్లగుట్ట పల్లి తాం డను సోదాలు నిర్వహించగా 200 లీటర్ల నాటు సారా పట్టుకొని ధ్వంసం చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీధర్ గ్రామస్తులతో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా నాటు సారా, మద్యం , గుట్కా ప్యాకెట్స్ అమ్మరాదని, ఎవరైనా అమ్ముతున్నట్లు సమాచారం తెలపా లని వారిని పట్టుకుని వారి మీద కేసు నమో చేయడం జరుగు తుందని హెచ్చరిం చారు. ఈ కార్య క్రమంలో పోలీసులు రమణ, వివేకానంద, పోతన్న, హెూంగార్డ్ మౌల పాల్గొన్నారు.

## ఆకతాయిల చేష్టలతో నష్టపోయిన రైతన్న



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని రాళ్ల అనంతపురం గ్రామం లో కొందరు గుర్తుతెలియని ఆక తాయిలో పొలాలకు వెళ్లి దారిలోని ఎండు గడ్డికి నిప్పు పెట్టడంతో గోపాలరెడ్డి అనే రైతుకు చెందిన ట్రాక్టర్ ట్రాలీ టైర్లు, కొన్ని చీనీ చెట్లు కాలిపోయాయి. ఈ ప్రమాదంలో రూ.30 వేలకు పైగా ఆస్తి నష్టం సంభవించిందని వాపోయారు. బాధిత గోపాల్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నా యి. గ్రామ సమీపం లోని తమ తోట ప్రక్క న ఇతర పొలాలకు వెళ్ళడానికి రహదారి ఉందని, శనివారం గుర్తుతెలియని ఆకతా యిలు దారి ప్రక్కన గల ఎండు గడ్డికి నిప్పు పెట్టడంతో గడ్డితో పాటు ఎండిన కంప చెట్లు అగ్ని భారీన పడి మంటలు తమ తోటలోకి వ్యాపించా యని ,తద్వారా తోటలో నిలిపి ఉంచిన ట్రాక్టర్ ట్రాలీ కి చెందిన రెండు టైర్లు, చీనీ చెట్లు కాలిపోయాన్నా రు. ఈ సంఘటనలో 30 వేల రూపాయలు నష్టం సంభవించిందని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఆదుకో వాలని బాదిత రైతు డిమాండ్ చేశారు.

## చామలగొంది పంచాయతీలో వైసిపి నాయకులు విస్తృత ప్రచారం

**గాండ్లపెంట, మేజర్ న్యూస్ :** మండలంలో వైఎస్ఆ ర్సిపి నాయకులు ఎన్నికల శంఖారావాన్ని గురించి గ్రామాలలో వైకాపా గెలుపు కోసం విస్తృత ప్రచారాన్ని చేపట్టారు. ఆదివారం మండలం లోని చామ లగొంది పంచాయతీ రెడ్డివారి పల్లి నందు గడప గడపకు వైఎస్ఆర్సిపి నాయ కులు తిరిగి ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి ని వివరించి సంక్షేమ పథ కాలు కొనసాగింపు వైఎస్ఆర్సిపి పార్టీతోనే సాధ్యమని ఇతర పార్టీల దొంగ హామీ లను నమ్మొద్దని ఓటర్లకు సూచించారు. వైఎస్ఆర్సిపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ కి, పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మ పోటీలో ఉన్నారని, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలి అని అభ్యర్థిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో చామల గొంది పంచాయతీ వైఎస్ఆర్సి పి నాయ కులు, మండల ఆర్బికే చైర్మన్ వై.వి.శంకర్ నాయుడు ,డి.అమృత నాయు డు, సోషల్ మీడియా కోర్డినేటర్ శ్రీనివాసులు నాయుడు , యం.రమణ మాజీ సర్పంచ్, వై.శివప్ప నాయుడు, లోకేశ్వర నాయుడు, వాల్మీకి శ్రీనివాసులు,డి రామనర్సు నాయుడు, దేవేంద్ర నాయుడు, వై.వి.జస్వంత్ నాయు డు, ఆర్..రమణప్ప, వై.నాగముని తది తరులు పాల్గొన్నారు.



# బడుగులను అణగదొక్కడమే సామాజిక న్యాయమా జగన్ రెడ్డి..

### – ఉమ్మడి పార్టీల అభ్యర్థి డాక్టర్ సునీల్



**మడకశిర మేజర్ న్యూస్ :** బడుగులను అణగదొక్కడం , బలి తీసుకోవడమేనా సామా జిక న్యాయం అంటే జగన్ రెడ్డి అని ఉమ్మడి పార్టీల అభ్యర్థి డాక్టరు సునిల్ కుమార్ ప్రశ్నించారు. ఆదివారం పట్టణంలోని పెనుకొండ రోడ్డులో వుంటు న్న పార్టీ కార్యాలయంలో ఉమ్మడి పార్టీ శ్రేణులతో కూడి బలహీన వర్గాలపై జగన్ సర్కారు అనుసరిస్తున్న తీరు పై ఆయన ప్రశ్నలు సందిం చారు.జగన్ రెడ్డి పాలనలో బడుగు బలహీనవర్గాల ఆస్తులకు రక్షణ కరువైందని ఆరోపించారు. ఇందున బలం చేకూర్చే విధంగ ఓ చేనేత కుటుంబం మరణంతో మరోసారి రుజువైందన్నారు. చేనేత కుటుంబం బలవన్మ రణానికి ఏం సమాధానం చెబుతావు జగన్ రెడ్డి అంటు మండి పడ్డారు. ప్రతిసారి మీరు సామాజిక న్యాయం అంటూ నాటితో వల్లే వేస్తారు కాని ఆచరణలో మటుకు గాలికి వదిలేస్తారని వ్యంగ్యాస్త్రాలు సందించారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి సొంత జిల్లా కడపలో చేనేత కుటుంబం ఆత్మహత్యకు జగన్ రెడ్డి పూర్తిగ నైతిక బాధ్యత వహించాలని పేర్కొ న్నారు. వైసిపి నేతల భూకబ్జాల తోనే నిండు కుటుం బం బలయిందని ఆరోపిం చారు. రాజంపేట నియోజకవర్గం ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం గ్రామానికి చెందిన బాల సుబ్బారావు భార్య పద్మావతి చిన్న కుమార్తె వినయ ఆత్మహత్యకు పాల్పడడం తనను ఎంతగానో బాదిం చిందని చెప్పారు. మీ సొంత జిల్లాలోనే పేదల భూముల లాగేసుకుంటున్నా రంటే ఇక రాష్ట్రంలో పరిస్థితి ఏంటో చెప్పకనే తెలుస్తోం దన్నా రు.వ్యవస్థలను చేతుల్లోకి తీసుకుని రికార్డులు తారు మారు చేస్తు వైసీపీ నేతలు వేధింపులతోనే బాదిత కుటుంబం చలించిపోయి సొంత భూమిని కోల్పోయి మనోవేదనతో బాల సుబ్బా రావు కుటుంబం ఆత్మహత్య పాల్పడిందని చెప్పారు. బడుగు బలహీన వర్గాలంటే జగన్ రెడ్డికి చిన్న చూపని అధికారంలోకి వచ్చినప్పటి నుండి టార్గెట్ చేసి మరీ బీసీలను వేధిస్తున్నారని ధ్వజం ఎత్తారు. దీనికి తోడు బీసీల ఆస్తులు దిగమింగి వారిని బలి తీసుకోవడం జగన్ రెడ్డికి అలవాటుగా మారిందన్నారు.కొన్నాళ్ల క్రితం జగన్ సొంత జిల్లా కడపలో వందనం సుబ్బయ్య అనే పద్మశాలి నేతను అత్యం త దారుణంగా చంపేస్తే నేటికీ నిందితులపై చర్యలు లేవని తూర్పార పెట్టారు. ఈ సంఘటన మరువక మునుపే మరో దారుణానికి ఒడిగట్టారని విమర్శలు గుప్పించారు. త్వరలో జరుగబోవు ఎన్నిక ల్లో బడుగు బలహీన వర్గాలు జగన్ రెడ్డికి బుద్ధి చెప్పడం ఖాయమని జోష్యం చెప్పారు. ఇపుటికైనా బీసీలపై దమనకాండ ఆపి ఈ ఘటనకు కారకులైన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిషత్‌లో ఇలాంటి సంఘటణలు పునరావృతం కాకుండా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు సూపర్ సిక్స్ అమలులో భాగంగా బీసీల చట్టాన్ని ప్రత్యేకంగా ఏర్పాటుకు శ్రీకారం చుట్టబో తున్నారని చెప్పారు. ఆ చట్టం ద్వారా బీసీలకు తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని తెలిపారు. సమావేశంలో మాజీ ఎంపీపీ ఆదినారాయణ, రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి కేవన్ పల్లి సురేష్, తాలూకా రైతు అధ్యక్షులు రాజగోపాల్, మాజీ డీలర్ సంఘం అధ్యక్షులు కిష్టప్ప, టిడిపి పల్లి మంజునాథ్ అచ్చంపల్లి రమేష్ ,నాగరాజు ,కోట్ల రంగనాథ్, ఎన్నికల అడ్మినిస్ట్రేటర్ అండ్ కోఆర్డినేటర్ గుడ్డిగురికి మారుతి, ఈశ్వర్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవంపై అవగాహన ర్యాలీ

**కదిరి, మేజర్ న్యూస్ :**



ప్రపంచ క్షయ నివా రణ దినోత్సవం సంద ర్భంగా ఆదివారం కదిరి ఏరియా ఆసుపత్రి సిబ్బంది ర్యాలీ పట్ట ణంలో ర్యాలీ నిర్వ హించారు. ఏరియా హాస్పటల్ సూపర్డెంట్ డాక్టర్ హుస్సేన్ మాట్లా డుతూ ఎండ్ ద టీబి అనే నినాదంతో ముందుకు సాగాలని, 2025 వ సంవత్సరా నికి టీబిని నిర్మూ లించాలని తెలిపారు. డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ నాగేంద్ర నాయక్ మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు సాయంత్రం పూట జ్వరం ఉన్నవాళ్లు ప్రతి ఒక్కరూ గవర్నమెంట్ హాస్పిటల్ నందు పరీక్షలు చేయించుకొని వ్యాధి నిర్ధారణ అయిన తో మందులు సక్రమంగా వాడితే వ్యాధి నయమై తుందని తెలియ జేసారు. టీబి యూని ట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రమీల మాట్లా డుతూ అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో టీబి పరీక్షలు ఉచితంగా చేస్తారని, వ్యాధి నిర్ధారణ అయితే మందులు ఉచితంగా ఇస్తారని తెలియజే శారు. ఒకవేళ మందు లు సక్రమంగా వాడన ట్లయితే ఈ వ్యాధి మొండి టీబిగా మారు తుందని తెలియజే శారు. జిల్లా హెల్త్ ఎడ్యుకేషన్ డెమో బాబా ఫక్రుద్దీన్ మాట్లా డుతూ క్షయరోగి ఒక సంవత్సర కాలంలో 10 నుంచి 15 మందికి వ్యాధి అంటిస్తారని అందుకోసం ప్రతి క్షయరోగి మాస్కు వాడాలని, గల్లని ఎక్కడపడితే అక్కడ ఉమ్మి వేయకుండా ఉమ్మెనుచోట మట్టితో కప్పాలని సూచిం చారు. టీబి సూప ర్వైజర్ శ్రీనివాసులు మాట్లాడు తూ ప్రతి క్షయరోగికి పౌష్టిక ఆహారం కోసం ప్రతి నెల ప్రతినెల 500 రూపాయలు అందచే స్తారు. ప్రతి రోగి మందులు సక్రమంగా వాడి వ్యాధిని నయం చేసుకోవచ్చని తెలియ జేశారు. ఈ కార్యక్ర మంలో కదిరి టీబి యూనిట్ సూపర్వైజర్ శ్రీనివాసులు ,ల్యాబ్ టెక్నీషియన్ శిరీష ,టి బి.హెచ్.వి పద్మావతి పట్నం సూపర్వైజర్స్ ఆరోగ్య కార్యకర్తలు ఆశాలు అరుణ, జన జాగృతి సంస్థ వారు, అనంత నెట్వర్క్ వారు పాల్గొన్నారుక్షయ వ్యా ధి నివారణ దినోత్సవం సందర్భంగా రాణిపేట స్కూల్లో పిల్లలకి క్షయ వ్యాధిపై రక్తత్వ పోటీలు నిర్వహిం చడం జరిగింది. అందులో మొదటి బహుమతి అయాన్, రెండో బహుమతి దివ్య శ్రీ, మూడో బహుమతి నేహాలకు డాక్టర్స్ చేతుల మీదుగా అందజే యడం జరిగింది.

## సినీ హీరో రామ్ చరణ్ జన్మదిన వేడుకలు – రక్తదానం చేసిన అభిమానులు

కదిరి, మేజర్ న్యూస్ : మెగాస్టార్ చిరంజీవి తనయుడు సినీ హీరో రామ్ చరణ్ జన్మదినం ను సందర్భంగా ఆది వారం మన అఖిల భారత చిరంజీవి యువత, రాష్ట్ర రాంచ రణ్ యువశక్తి, రామ్ చరణ్ యువ ఫౌండే షన్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కదిరి ఏరియా ప్రభుత్వం లో రక్తదానం ఏర్పాటుచేసి అభిమానులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో అభిమానులు నారా యణస్వామి, చంద్రమో హన్, బావాజీ , మురళి, శివకుమార్, ప్రదీప్, వెంకటేష్, మనోహర్, లక్ష్మణ్, రాజేంద్ర, కార్తీక్, హరీష్, కార్తీక్, మునిగోపాల్, పవన్ కళ్యాణ్ , అనిల్ మధుసూదన్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ సెల్ నాయకుడి కుమార్తెను పరామర్శించిన మాజీ మంత్రి పల్లె

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : అనంతపురం సన్ రా య్ హాస్పటల్ నందు చికిత్స పొందుతున్న మండలంలోని ఎద్దుల వారిప ల్లికి చెందిన ఎస్సీ సెల్ నాయకులు గంగాద్రి కుమార్తె భాగ్యశ్రీ చికిత్స పొందుతుండగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పరామ ర్శించారు. బాధితురాలతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలు సుకున్నారు. మాజీ మంత్రి పల్లె బాధితురాలికి మంచి వైద్యం అం దించాలని డాక్టర్లకు సూచించడం జరిగింది. అన్ని విధాల ఆదుకుం టామని ఎస్సీ సెల్ నాయకుడికి పల్లె భరోసా కల్పించారు.



# రాష్ట్రాన్ని జగన్ మాదకద్రవ్యాల కేంద్రంగా మార్చేశారు

- దేశంలో గంజాయి ఎక్కడ పట్టుకున్నా ఏపీలోనే మూలాలు
- సీఎం జగన్‌కు ప్రజా కోర్టులో శిక్ష తప్పదు
- నియోజకవర్గంలో ఎన్నికల నిబంధనలు ఉల్లంఘనలు
- టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ కందికుంట వెంకటప్రసాద్

**కదిరి, మేజర్ న్యూస్ :** దేశంలో గంజాయి ఎక్కడ పట్టుకున్న ఆంధ్రప్రదేశ్లోని మూలా లని, రాష్ట్రాన్ని ముఖ్య మంత్రి మాదకద్రవ్యాల కేంద్రంగా మార్చేశారని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ ఆరోపిం చారు. ఆదివారం పట్టణంలోని ఆయన స్వగృహం లో ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రం లో యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసలు అయ్యా రంటూ ఆవేద న వ్యక్తం చేశారు. వీరభద్రరావు కు చెంది న కంపెనీలో 25వేల కోట్ల విలువైన నార్కోటిక్స్ మత్తు పదార్థాలు పట్టుబడితే సిబిఐ అధికారులు తనిఖీలు చేస్తుండగా పోలీస్ అధికారులు అడ్డుకోవడం దేనికి సంకేతం అంటూ ప్రశ్నించారు. ఈ సంఘ టనలో ప్రజలను మభ్య పెట్టడానికి టిడిపిని దోషిగా చిత్రీకరించేలా చూశారని ఆరోపించారు. ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డికి, వైసీపీ నాయకులకు ప్రజా కోర్టులో శిక్ష తప్పక పడుతుందన్నారు. వచ్చే రోజులలో యువ త తల్లిదండ్రులు ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డిని క్షమించరని పేర్కొ న్నారు. దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలు లోకి వచ్చిం దని, కదిరి నియోజకవర్గంలో ఎన్నికల కోడ్ ను ఉల్లం ఘనకు పాల్పడుతున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవ డంలో ఎందుకు వెనకంజు వేస్తున్నారో



చెప్పాలన్నారు. ఎన్ని కల కోడ్ అమలులోకి వచ్చాక అధికార, ప్రతి పక్ష పార్టీలు ఒక్కటేనని ఆ విషయాన్ని ఎన్నికల అధికారులు గుర్తించుకోవాలని పేర్కొన్నారు. కదిరి వైసిపి సమన్వయకర్తకు పర్సనల్ సెక్యూరిటీని నియమిం చారని, ఎన్నికల కూడా అమలులోకి వచ్చాక అభ్యర్థికి కేటాయించిన సెక్యూరిటీని ఇంతవ రకు ఎందుకు తొలగిం చ లేదో పోలీస్ అధికా రులు సమాధానం చెప్పాలన్నారు. ఈ విషయంపై కోర్టుకు వెళ్తామని తెలిపారు. సమావేశంలో టిడిపి నాయకులు చెన్న కేశవులు, చంద్రశేఖర్, మేడా శంకర్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# గ్రామస్తుల అభిమానానికి రుణపడి ఉంటా..

## - వైఎస్సార్ సీపీ గెలుపు ఖాయం - శింగనమల వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు

**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన సంక్షేమాభివృద్ధి పాలనకు ప్రజలు మద్దతు ఇచ్చి గెలిపిం చాలని నియోజకవర్గ అభ్యర్థి ఎం.వీరాం జనేయులు అన్నారు. "మన ఊరికి మన వీరా" కార్యక్రమంలో భాగంగా గార్లదిన్నె మండలం పెనకచెర్లడ్యాం, పెనకచెర్ల, పి. కొత్తపల్లి, కేశవాపురం, కొప్పలకొండ గ్రామాలలో రెండవ రోజు స్థానిక నాయకులతో కలిసి గడప గడపకు వైయస్సార్సీపీ ఎన్నికల ప్రచారాన్ని అయన చేపట్టారు. పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి అందరినీ పలకరిస్తూ, ఐదేళ్లలో ప్రభుత్వం చేసిన మేలును వివరించారు. గడప దగ్గరకు సంక్షేమ పాలన అందాలి అంటే ముఖ్య మంత్రి గా జగన్మోహన్ రెడ్డిని చేసుకో వాలని తెలిపారు. "ఫ్యాన్" గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కరపత్రాలను అందించి అభ్యర్థించారు. వీరాంజనేయులు



మాట్లాడు తూ.. ప్రతి ఒక్కరం సమిష్టిగా కృషి చేసి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు సైనికుల్లా పనిచేద్దా మన్నారు. పొత్తులతో వస్తున్న టిడిపిని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరనే విషయాన్ని చెబుతున్నారన్నారు. నియోజక వర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఇచ్చిన హామీలను ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి నెరవేర్చారన్నారు. రానున్న ఎన్నికలలో తనను గెలిపిస్తే నియోజక వర్గాన్ని మీ అందరి సహకారంతో మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ప్రచారం అనం తరం గ్రామాల్లోని ఎస్సీ కాలనీలలో "పల్లె నిద్ర" అనే ఒక వినూత్నమైన కార్యక్రమంతో నేరుగా ప్రజల సమస్యలు తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో మండల కన్వీనర్ కణంపల్లి నరేం దర్ రెడ్డి ఎంపీపీ వెంకట్ నారాయణ వైస్ ఎంపీపీ కొంచెం రామ్మోహన్ రెడ్డి పెనక చర్ల సర్పంచ్ బచ్చులన్న పెనకచర్ల డ్యాం మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి, నాగలింగా రెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కుందుర్పి , శెట్టూరు, రాయదుర్గం

# నేడు శేష వాహనంపై శ్రీవారు

కదిరి మేజర్ న్యూస్ : రాత్రి లక్ష్మీనరసింహ స్వామి ఉత్సవాల లో భాగంగా నేడు (సోమవారం రాత్రి) శేష వాహనంపై భక్తులకు ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దర్శనం ఇవ్వను న్నారు. స్వామివా రిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరణ గావించి శేష వాహనంపై తిరువీధులలో స్వామి వారిని ఊరేగిం పు నిర్వహించడం జరుగుతుంది. శేష వాహనంపై ఉన్న స్వామివారిని దర్శించుకుంటే సకల శుభాలు కలుగుతా యని భక్తుల విశ్వాసం. ఈ కార్యక్రమానికి పట్టణానికి చెందిన యాదాళం శంకర్ నారాయణ శెట్టి, ఆయన కుమారులు యాదాళం శ్రీనివా సులు యాదవ్, యాదాళం బాలాజీలు ఉబయదారులుగా వ్యవహరిస్తారు.



# పులకుర్తిలో వైసీపీ ఖాళీ

- **90 కుటుంబాలు కాల్వ శ్రీనివాసులు ఆధ్వర్యంలో టిడిపిలో చేరిక**
- **వైసీపీ సర్పంచ్ దొనప్పతో పాటు 90 కుటుంబాలు చేరిక**

**డి హీరేహాళ్, మేజర్ న్యూస్** మండల పరిధిలోని పులకుర్తి గ్రామంలో దాదాపుగా 90 కుటుంబాలు టిడిపిలో చేరడంతో ఆ గ్రామంలో వైసిపి ఖాళీ అయినట్టు వైసీపీ సర్పంచ్ దోనప్ప తెలిపారు. రాయదుర్గం తెలుగుదేశం నియోజకవర్గం అభ్యర్థి కాల్వ శ్రీనివాసులు ఆధ్వర్యంలో వైసీపీ సర్పంచ్ దునప్పతో సహా 90 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి , తెలుగుదేశం అభ్యర్థి కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ రాక్షస పాలమంతం చేయడానికి, పార్టీలకు అతీతంగా కూటమిని అధికారంలోకి తేవడానికి ప్రజలు మూకుమ్మడిగా తెలుగుదేశం పార్టీలోకి చేరడం గర్వకారణమన్నారు. చేరిన ప్రతి ఒక్క కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ అభివృద్ధి బాటలో నడుస్తానని కాల్వ శ్రీనివాసులు అన్నారు. గత ఐదు సంవత్సరాల నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై అనేక కేసులు పెట్టి, భయభ్రాంతులకు గురి చేశారని, రాష్ట్రం ప్రశాంతంగా లేకుండా అరాచక పాలన అందించడంతో రాష్ట్ర ప్రభుత్వాన్ని అంతం చేయడానికి ప్రజలు సంసిద్ధంగా ఉన్నారన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ ఎస్టీలకు బీసీలకు మైనార్టీలకు ప్రజలకు ప్రత్యేక చట్టాలు తెచ్చి, రక్షణగా కూటమి ప్రభుత్వం ఉంటుందని ఆయన అన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో అసమర్థ అభ్యర్థి ని చిత్తుచిత్తు ఓడించి,



తెలుగుదేశం అభ్యర్థి అయిన నన్ను గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం వైసిపి రెబల్ సర్పంచ్ కురువ దున్నప్ప ప్రసంగిస్తూ వైసీపీ ప్రభుత్వంలో గ్రామాలలో అభివృద్ధి నోచకపోవడంతో, ప్రజలకు కావాల్సిన వసతులు ప్రభుత్వం అందించకపోవడంలో విఫలమైందని, అదేవిధంగా సర్పంచ్ గా ఎన్నుకున్న పులకుర్తి గ్రామపంచాయతీకి నా సొంత నిధులతో అరకొరక అభివృద్ధి చేయడంతో నన్ను గెలిపించిన ప్రజలకు సంపూర్ణంగా మా గ్రామానికి అభివృద్ధి చేయాలనే ఉద్దేశం తోటి తెలుగుదేశం పార్టీలోకి చేరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ హనుమంత్ రెడ్డి, రాయదుర్గం కన్వీనర్ హనుమంతప్ప, టిడిపి మండల అధ్యక్షుడు నాగవల్లి రాజు, ఎంపిటీసి మొండి మల్లికార్జున, అంగడి రాజశేఖర్, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 40 టెట్రా పాకెట్లు స్వాధీనం : ఎస్సై

**డి హీరేహాళ్, మేజర్ న్యూస్ :** కర్ణాటక రాష్ట్రం నుండి అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తున్న వ్యక్తిని పట్టుకొని 40 టెట్రా పాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు. డి హీరేహాళ్ మండలం, మలపనుగుడి గ్రామానికి చెందిన గవ్వప్ప అనే వ్యక్తి అక్రమ మద్యం తరలిస్తున్న సమాచారాన్ని తెలుసుకున్న ఎస్ఐ బృందం, అతన్ని ఓబులాపురం చెక్పోస్ట్ వద్ద అక్రమ మద్యం తరలిస్తున్న గవ్వప్పని పట్టుకొని మద్యం స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



# క్షయ వ్యాధి పట్ల అవగాహన ఉండాలి

**- సూపరింటెండెంట్ డాక్టర్ మాధవి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** చేయవాదిపట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ ఆసుపత్రి చూపెట్టెంట్ మాధవి తెలిపారు. ఈ సందర్భంగా ప్రపంచ క్షయ నివారణ దినోత్సవ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ మాధవి మాట్లాడుతూ రెండు వారాలకు మించి తగ్గు సాయంత్రం పూట జ్వరం ఉన్నవాళ్లు ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకొని వ్యాధి నిర్ధారణ అయినచో మందులు సక్రమంగా వాడితే వ్యాధి నయమవుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో టీవీ పరీక్షలు ఉచితంగా చేస్తారని వ్యాధి నిర్ధారణ అయితే ఉచితంగా మందులు కూడా ఇస్తారని తెలిపారు. ఈ క్షయ వ్యాధి టీవీ గా మారే అవకాశం కూడా ఉందని తెలిపారు. టీవీ సూపర్వైజర్ రహమద్ బాషా మాట్లాడుతూ ప్రతి క్షయరోగికి పౌష్టిక ఆహారం కోసం ప్రతి నెల 500 రూపాయలు అందజేస్తామని, ప్రతి రోగి మందులు సక్రమంగా వాడుకొని వ్యాధిని నయం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీబి యూనిట్ సూపర్వైజర్ కిష్టప్ప ,ఎరుకులప్ప, చంద్రకళ, జయమ్మ, బాలాజీ నాయక్, స్టాఫ్ నర్సులు, ఆర్డిటి బత్తలపల్లి విద్యార్థినీలు పాల్గొన్నారు.

**టీబిని నిర్మూలించే దిశలో అందరి కృషి అవసరం :** టీబిని నిర్మూలించే దిశలో అందరి కృషి అవసరమని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పుష్పలత తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని వీకెండ్ అండ్ టీవీ అనే నినాదంతో ముందుకు సాగాలని తెలిపారు. 2025వ సంవత్సరానికి టీబిని నిర్మూలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి విభాగం సూపర్వైజర్ రహమత్ భాష, హెల్త్ సూపర్వైజర్స్ రాజశేఖర్ రెడ్డి, ఆరోగ్య కార్యకర్తలు ఆంజనేయులు, బ్రహ్మానందరెడ్డి, ఏఎన్ఎంలు, సిహెచ్ఓలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు వైద్య చికిత్సలు అందించడంలో సంతృప్తి ఉంది

**- దాసరి వెంకటేశులు (చిట్టి)**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పేద ప్రజలకు వైద్య చికిత్సలు అందించడంలో ఎంతో సంతృప్తి ఉందని శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ అభివృద్ధి సంఘం కోశాధికారి, గౌరవ అధ్యక్షులు దాసరి వెంకటేశులు (చిట్టి), అధ్యక్ష కార్యదర్శులు బివి. రమణ, బండి నాగరాజు, సిరివెళ్ల రాధాకృష్ణ, మామిళ్ళ అశ్వర్థ నారాయణ తెలిపారు. ఈ సందర్భంగాపట్టణములోని తొగటవీధిలోగల శ్రీ శాంత కళా చౌడేశ్వరి దేవి ఆలయ ఆవరణముందు శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో 97వ ఉచిత వైద్య చికిత్స శిబిరమును నిర్వహించారు. గౌరవ అధ్యక్షులు దాసరి వెంకటేశులు, అధ్యక్ష కార్యదర్శులు సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిబిరము ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహించామని తెలిపారు. మొత్తం 240 మంది రోగులు కు నిష్ణాతులైన వైద్యులచే వైద్య చికిత్సలు అందించి, నెలకు సరిపడా మందులను దాతల చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు చింతా లక్ష్మీనరసమ్మ, కీర్తిశేషులు చింతా రామకృష్ణా జ్ఞాపకార్థం వీరి కుమారులు చింతా వెంకట రంగయ్య అండ్ చింతా కృష్ణమూర్తి పేరిటన ఆలయములో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ఘనంగా సత్కరించి, హృదయపూర్వక కృతజ్ఞతలను తెలియజేశారు. అదేవిధంగా ప్రముఖ వైద్యులైన డాక్టర్ వివేక్ కుల్లాయప్ప- దంత వైద్యులు, డాక్టర్ వెంకటేశ్వర్లు-చిన్న పిల్లల వైద్య నిపుణులు, డాక్టర్ సాయి స్వరూప్-జనరల్ అండ్ లాప్రోస్కోపిక్ సర్జన్, డాక్టర్ జై దీపు నేత- గ్యాస్ట్రో అండ్ లాప్రోస్క సర్జన్) మంచి వైద్య చికిత్సలతో పాటు ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి కూడా తెలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిరివెళ్ల రాధాకృష్ణ, చందా జై చంద్ర, డాక్టర్ వినయ్ కాచర్ల నారాయణస్వామి, విజయ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# చీటీ డబ్బులు అడిగినందుకు..

**- దంపతులపై వైసీపీ ఎంపీటీసీ భర్త దాడి - ఇనుప రాడ్లతో దాడి చేసిన వైనం - పోలీసులకు ఫిర్యాదు కేసు నమోదు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** డబ్బులు చెల్లించమని అడిగినందుకు భార్యాభర్తల పై వైసీపీ నాయకుడు దాడికి పాల్పడిన సంఘటన ఆదివారం ధర్మవరం పట్టణంలో చోటుచేసుకుంది బాధితులు తెలిపిన వివరాల మేరకు ధర్మవరం పట్టణం చెందిన శ్రీనివాసులు జ్యోతి దంపతులు కూరగాయల వ్యాపారము చేసుకుంటున్నారు. ఈ నేపథ్యం లో మండలంలోని వెంకట తిమ్మాపురం గ్రామానికి చెందిన వైసిపి ఎంపీటీసీ దేవరకొండ కవిత భర్త వెంకటస్వామి వద్ద కాయగూరల వ్యాపారి శ్రీనివాసులు చీటీ వేశాడు. 8 చీటీని పాడడానికి వెళ్ళాడు. అయితే చీటీ చివరివరకు నీకుఅవకాశం లేదని అంతవరకు వేచి ఉండాల్సిందని వెంకట స్వామిని తెగేసి చెప్పడంతో ఆ చీటీ వదులు కున్నాడు. ఇంతవరకు మీరు చెల్లించిన మొత్తాన్ని చీటీ పూర్తి అయిన తర్వాతనే ఇస్తానని చెప్పడంతో అంతవరకు శ్రీనివాసులు వేచి ఉన్నాడు. అయినప్పటికీ చీటీ గడువు దాటిన ఆరు నెలలు కావస్తున్న సొమ్ము చెల్లించకపోవడంతో తమ డబ్బులు ఇవ్వాలని అంటూ శ్రీనివాసులు అతని భార్య తో కలసి లక్ష్మీ చెన్నకేశవపురంలోఉన్న వైసిపి నాయకుడు వెంకటస్వామి వద్దకు వెళ్లారు. ఈ క్రమంలో ఇంటికి వెళ్లి డబ్బులు అడగడాన్ని జీర్ణించుకోలేని వైసీపీ నాయకుడు వారిపై చిర్రెత్తిపోయారు. రేయ్ మా ఇంటి వద్దకు వచ్చి నన్ను డబ్బులు అడుగుతారానేను ఎవరు అనుకున్నావుఅధికార పార్టీ నాయకుడిని నా ఇష్టం వచ్చినపుడు ఇస్తాను అంతేగాని మీరు ఇష్టం వచ్చి నప్పుడల్లా వచ్చి అడిగితే ఊరు కునేది లేదు అంటూ నానా దుర్భాషలాడుతూ ఏకంగాగా ఇనపరాడ్లతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. భయభ్రాంతులకు గురి వన్ టౌన్ పోలీసులను ఆశ్రయించడానికి వెళ్లగా అక్కడ కూడా మీరు ఫిర్యాదు చేస్తే మీపై ఎదురు కేసు పెట్టిస్తామంటూ బెదిరింపులకు దిగాడు. దీనితో చేసేది ఏమీ లేక తిరిగి ఇంటికి వెళ్లిపోయాడు. చివరికి ఈ సంఘటన వివరాలు ఆరా తీసిన పోలీసులు భార్యాభర్తలను పిలిచి దాడి ఘటన వివరాలు తెలుసుకొని వారి చేత ఫిర్యాదు తీసుకుని వైసీపీ నాయకుడు వెంకటస్వామి పై కేసు నమోదు చేశారు. ఈ విషయంఈ విషయంపై సీఐ సుబ్రహ్మణ్యం వివరణ కోరగా భార్యాభర్తల ఫిర్యాదు మేరకు వెంకటస్వామి పై కేసు నమోదు చేశామని తెలిపారు.

# రెవెన్యూ అధికారులను సస్పెండ్ చేయాలి

**- జిల్లా తెలుగుదేశం పార్టీ తొగట వీర క్షత్రియ సంఘం జిల్లా అధ్యక్షుడు పరిసే సుధాకర్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** చేనేత కార్మికుడు సుబ్బారావు కుటుంబం ఆత్మహత్యకు కారణమైన రెవెన్యూ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ తొగట వీర క్షత్రియ సంఘం జిల్లా అధ్యక్షుడు పరిసే సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్సార్ జిల్లా ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరంలో పద్మశాలి ఒకే కుటుంబములో ముగ్గురు ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమని, రాష్ట్రములో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రభుత్వం అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మృతుడు సుబ్బారావు చేనేత కార్మికుడిగా ధర్మవరంలో జీవనం కొనసాగిస్తున్నాడని రెవెన్యూ అధికారుల కారణంగా శనివారం ఉదయం ఆయన భార్యా పద్మావతి కుమార్తె వినయ్ ఇంట్లో ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘం నాయకులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్న ఎస్ఐ



**గుమ్మగట్ట మేజర్ న్యూస్ :** మండలంలోఎలక్షన్ డ్యూటీ పైన కేపీ దొడ్డి గ్రామానికి వెళ్లినప్పుడు 20 టెట్రా ప్యాకెట్లు , 800 రూపాయలు పెట్రో పైకెళ్ళి పాకెట్లు తరలిస్తున్న బోయ కోడి పల్లి పాపన్న రంగు చెడు గ్రామానికి చెందిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేసి ఎక్సైజ్ కేసు కింద క్రైమ్ నెంబర్ 52/24 యూఎస్ 34 యాక్టివేసి కేసు నమోదు చేయబ డినది అని గుమ్మగట్ల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ వివరాలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల దృశ్య నేడు కేబి దొడ్డి గ్రామం సందర్శించి ప్రజలలో మమైక్యమై చేయవలసిన , చేయకూడని తప్పొప్పులను తెలియజేస్తున్న సమయంలో మద్యం తరలిస్తున్న వీరి పై అనుమానంతో సోదలు నిర్వహించగా కర్ణాటక మద్యం పట్టుకొని సిజ్ చేయడం జరిగింది అన్నారు.

# 400 లీటర్ల నాటుసారా ఊట ధ్వంసం



నల్లమాడ, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, నల్లమాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ సూచన మేరకు ఎస్సై రమేష్ బాబు, స్పెషల్ పార్టీ పోలీసులు నాకాబంది నిర్వహించారు. అందు లో భాగంగా మండలంలోని బసిరెడ్డిపల్లి సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు తయా రు చేస్తున్న నాటు సారా స్థావరాలపై దాడులు చేసి, 400 లీటర్ల ఊటను ధ్వంసం చేసినట్లు ఎస్ఐ తెలిపారు. వంకర కుంట గ్రామ పరిధిలో నాకాబందు నిర్వహించినట్లు తెలిపారు. అదే గ్రామం లో సారాను విక్రయి స్తున్న సోమశేఖర్, అమరమ్మలను అదుపు లోకి తీసుకొని వారి వద్ద నుండి నాలు గు లీటర్ల సారాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మీ ఓటుతో జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపండి

**- ఇంటింటా ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**

నల్లమాడ, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి అరాచక పాలన కొనసాగిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ఇంటికి సాగనంపండి అని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. అలాగే వైసీపీ ఎమ్మెల్యే దుద్దు కుంట శ్రీధర్ రెడ్డి కాదని దోపిడీ కుంట అని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆరోపించారు. వారు మళ్ళీ గెలిస్తే అరాచ కాలు, దోపిడీలు తప్ప వని ప్రజలను హెచ్చ రించారు. ఆదివారం మండలంలోని దొన్ని కోట గ్రామంలో ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి చేపట్టారు. ఈ సందర్భంగా నే మాజీ మంత్రి పల్లి మాట్లాడుతూ ప్రజలకు మంచి పాలన కావా లంటే తెలుగు దేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేయా లని అభ్యర్థించారు. అదే విధంగా ఒక్కసారి అవకాశం ఇస్తే పేదల బతుకులు మారు స్తామని అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి ఓ చేత్తో బటన్ నొక్కి వంద రూపాయలు ఇచ్చి మరో చేత్తో ప్రజల నుంచి 1000 రూపాయలు లాగేసి దోచుకున్నాడని పేర్కొ న్నారు. ఈ ఎన్నికల్లో సైకో జగన్ డ్డి పార్టీని ఇంటికి పంపాలని ప్రజలకు పిలుపుని చ్చారు. టీడీపీ తీసు కొచ్చిన మిని మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకం పేదలకు ఎంతో మేలు చేకూరుతుందని అ న్నారు. ఈ ఎన్నికల్లో తెదేపా ఉమ్మడి అభ్య ర్థి పల్లె సింధూర రెడ్డి సైకిల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించి, చంద్రబాబు ను ముఖ్యమంత్రిగా చేసుకుందా మని అయన కోరారు. ఈ కార్యక్రమంలో నల్ల మాడ మండల టీడీపీ కన్వీనర్ మైలే శివ శంకర్,మాజీ కన్వీనర్లు కేశవరెడ్డి,టీడీపీ నాయకులు మహేంద్ర రెడ్డి , రమణ , బ్రహ్మానందరెడ్డి ,రాజారెడ్డి ,కేశవ రెడ్డి , మైనార్టీ నాయకుడు సలాం ఖాన్, బాబా వలి, ఆశ్వక్ , చంద్ర, చిదంబర రెడ్డి ,వేణు గోపాల్ ,శ్రీరాములు ,శ్రీరామ్ రెడ్డి, వల్లపు సోమశేఖర్ , కృషమూర్తి ,జన సేన కన్వీనర్లు జయ రామ్ ,పెద్దన్న ,కేశవరెడ్డి ,టీడీపీ ,జన సేన నాయకులు తదిత రులు పాల్గొన్నారు.



# 29న కృష్ణమాదిగ హాజరుకానున్న సభకు తరలిరండి

## – విహెచ్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న పిలుపు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఉమ్మడి అనంతపురం జిల్లా కేంద్రంలో ఏపీ లైటింగ్స్ సమావేశ మందిరంలో ఈనెల 29న కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరిగే సభను ఉమ్మడి జిల్లాల నలుమూలల నుండి వేలాది మంది తరలివచ్చి జయప్రదం చేయాలని వీహెచ్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణలో భాగంగా ఈ సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయలు తీసుకోవడం జరుగుతుందని , ఈ సమావేశము నకు ఉమ్మడి జిల్లాలో ఉన్న మాదిగ మాదిగ ఉపకలాల ప్రజలు, ఎమ్మార్పీఎస్, ఎంఎస్ పి, విహెచ్పిఎస్ ,అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొనాలని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో కృష్ణమాదిగ తీసుకొనే నిర్ణయాల్లో ప్రతి ఒక్కరు కూడ భాగస్వాములు కావాలని వీహెచ్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న పిలుపునిచ్చారు. ఈసమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఈశ్వరయ్య తదితరులున్నారు.

# ఏఐటీయూసీలోకి మున్సిపల్ కార్మికుల చేరిక



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న ఇంజనీరింగ్ విభాగ కార్మికులు సిఐటియు విధానాలు తిప్పికొడుతూ ఏఐటియుసి అనుబంధ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి,మున్సిపల్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్ ల ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక నీలం రాజశేఖర్ రెడ్డి భవన్లో ఏఐటీయూసీలో చేరారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలపై ఏఐటియుసి చేస్తున్న పోరాటం చూసి కార్మకులు సమస్యలు పరిష్కరిస్తామనే నమ్మకం కలిగి ఏఐటీయూసీలో చేరుతున్నారన్నారు. 1920 నుండి నిరంతరం కార్మికుల సమస్యలపై ప్రభుత్వాలను, యాజమాన్యంతో పోరాడుతున్న ఏకైక కార్మిక సంఘం ఏఐటీయూసీ మాత్రమే అన్నారు. చేరిన వారిలో లక్ష్మినారాయణ, కుళ్ళాయ్ రెడ్డి, సూరి, ప్రసాద్, సతీష్ లతో పాటు 40 మంది ఉన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, మున్సిపల్ యూనియన్ నాయకులు నాగరాజు, వేణు, ప్రసాద్, నాగేంద్ర బాబు, శివకృష్ణ, ఏర్రప్ప, మాధవయ్య పాల్గొన్నారు.

# విజయం నిన్ను వరించనీ..

## – ఉమ్మడి పార్టీల అభ్యర్థి డాక్టర్ సునీల్



మడకశిర మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు హిందూపురం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి బి కే పార్థసారథిని ఆదివారం మడకశిర నియోజకవర్గం ఉమ్మడి పార్టీల శాసనసభ అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ మర్యాద పూర్వకంగా పెనుకొండ పార్టీ కార్యాలయంలో కలిసి పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి తొలుత శుభా కాంక్షలు తెలిపారు.అనంతరం త్వరలో జరగబోవు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజాభిమానంతో అత్యధిక మెజార్టీతో విజయం నిన్ను వరించాలని పార్థన్నా అంటూ ముకుళిత హస్తాలు జోడించి ఆకాంక్షించారు. ఈయన వెంట అభ్యర్థి సునిల్ తండ్రి, మాజీ ఎమ్మెల్యే ఈరన్న, రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ సాధికార కన్వీనర్ పాండు రంగప్ప, జిల్లా కార్యదర్శి రవిభుషన్,మాజీ ఎంపీపీలు అశ్వత రామప్ప ,బొజ్జప్ప, మాజీ జెడ్పిటిసి రామకృష్ణ యాదవ్ , తాలూకా రైతు అధ్యక్షులు రాజగోపాల్, రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి కే.ఎన్ పల్లి సురేష్ , మాజీ మండల కన్వీనర్ రామాంజి నేయులు, రైతు కార్యదర్శి ఈశ్వరప్ప,చందకచర్ల దేవ్ల నాయక్, మాజీ డీలర్ సంఘం అధ్యక్షులు కిష్టప్ప , మాజీ సింగిల్ విండో డైరెక్టర్ రామన్న, టీడీపల్లి మంజునాథ్ , అచ్చంపల్లి రమేష్ , కోట్ల రంగనాథ్ , మజీ మెంబర్ నాగరాజు, ఎన్నికల అడ్మినిస్ట్రేటర్ అండ్ కోఆర్డినేటర్ గుడ్డుగురికి మారుతి, హారేసముద్రం నరసేగౌడ్,టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మురళి, తాలూకా ఉపాధ్యక్షులు శ్రీరంగప్ప, ఈశ్వర్ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి సమక్షంలో వైసీపీలోకి చేరిక



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలోని చౌటకుంటపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు ఆదివారము ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి సమక్షంలో వైఎస్ ఆర్సిపి లోకి చేరారు. పార్టీలో చేరిన నాయ కులకు కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారిలో బి. శాంతమ్మ, వినోద్, వెంకటరాముడు నాగమ్మ, జనార్ధన్ పార్వతి, బండి వెంకటరాముడు, చిన్ననాగమ్మ, తదితరులు ఉన్నారు.

# అనంత మానవతా మూర్తి పాదాల వద్ద అనాధగా మృతి చెందిన గర్భిణీ

## – మానవత్వంతో స్పందించి అంతిమ సంస్కార నిర్వహించిన సాయి ట్రస్ట్





**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టరేట్ ఎదుట అనంత మానవతామూర్తి ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం వద్ద అనాధగా గర్భిణీ మృతి చెందిన అత్యంత హృదయ విధారకమైన ఘటన చోటు చేసుకుంది. ప్రతి ఒక్కరికి కన్నీరు తెప్పించే ఘటన అనంతపురం నగర నడిబొడ్డున చోటు చేసుకోవడం అత్యంత బాధాకరమని ప్రతి ఒక్కరూ కన్నీటి పర్యంతమయ్యారు. వివరాల్లోకెళ్తే కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా చెరువు కట్ట మీదకు వెళ్లే దారిలో అనంత మానవతా మూర్తి విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం క్రింది భాగంలో ఎన్నో రోజులుగా అంజలి 29 సంవత్సరాలు , ఆమె ముగ్గురు పిల్లలు జీవ జీవనం కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం ఎన్ని చట్టాలు ఏర్పాటు చేసిన ప్పటికీ వాటి మీద అవగాహన లేక ఆచరణలను, అమలులను లోపాల వలన ఈ చట్టాలు నిరుపేయోగం అవుతున్నాయి. 13 సంవత్సరాల వయసులో వయసులో ఉన్న అంజలిని (ఎస్సీ మహిళా )ను బోయ రాజు అనే (26 ఏళ్ల )యువకుడు ప్రేమించి పెద్దలు ఎదురించి వివాహం చేసుకున్నారు. కొద్దిరోజులు వీరి జీవితం ఆనందంగా కొనసాగినప్పటికీ అతని దురఅలవాట్లు తాగుడుకు బానిసై ముగ్గురు పిల్లలను పట్టించుకోకుండా వదిలేసాడు. వారందరూ కలెక్టర్ ఆఫీస్ వద్ద గల ఫెర్రర్ విగ్రహం క్రింది భాగంలో జీవన కొనసాగిస్తున్నారు . ప్రస్తుతము ఆమె నాలుగు నెలల గర్భవతి. నిన్న రోడ్డు క్రాస్ అవుతున్న సమయంలో అటుగా వెళుతున్న ఒక యువకుడు ఆమెను ఢీకొనగా పడిపోయి లేసి నెమ్మదిగా తాను ఉన్నటువంటి ప్రదేశానికి చేరుకుంది. అర్ధరాత్రి రెండు గంటల సమయంలో ఆకలిగా ఉంది అని భర్తకు చెప్పగా ఆయన పట్టించుకోలేదు. ఉదయం 5 గంటల ప్రాంతంలో తుది శ్వాస వదిలింది. స్థానికులు మున్సిపల్ అధికారులు సాయి ట్రస్ట్ కు సమాచారం అందించగా అక్కడికి వెళ్లి పరిస్థితిని గమనించి పోలీసులకు సమాచారం అందించి ఎమ్మార్వో అనుమతితో ఒక ప్రత్యేక వాహనాన్ని తీసుకుని వెళ్లి వైకుంఠ గాట్ ఘాట్ జేఎన్టీయూ రోడ్లో అంతిమ సంస్కారాలు పూర్తి చేసామని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయి కుమార్ తెలిపారు. ప్రభుత్వము, జిల్లా కలెక్టర్ ప్రత్యేక చదువు తీసుకొని ఆ పిల్లలకు హాస్టల్లో ఆశ్రయం కల్పించాలని లేనియెడల ఆ పిల్లలను ఆ తండ్రి ఏమైనా చేయగలరని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

# వడ్డెర్లను నిలువునా ముంచిన టీడీపీ..

- అవకాశం ఇవ్వకపోతే.. పార్టీకి రాజీనామాలకైనా సిద్ధం..
- ఇండిపెండెంట్గా పోటీ చేస్తాం.. వడ్డెర్ల సత్తా చాటుతాం...
- చర్చావేదికలో వడ్డెర నేతలు



ఐక్యత చాటుతున్న వడ్డెర సంఘం నాయకులు

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** జనాభా ప్రకారం వడ్డెర్లకు అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో అవకాశం కల్పిస్తామని చెబుతూ వచ్చిన తెలుగుదేశం పార్టీ చివరకు నిలువునా ముంచిందంటూ ఉమ్మడి జిల్లా వడ్డెర నేతలు మండిపడ్డారు. ఆదివారం సత్యసాయి, అనంతపురం జిల్లా వడ్డెర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎంవైఆర్ ఫంక్షన్ హాలులో సత్యసాయి జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు జెరిపిటి కృష్ణమూర్తి ఆధ్యక్షతన నిర్వహించిన రాజకీయ చర్చావేదికకు ఉమ్మడి జిల్లాల వడ్డెర్ల సంక్షేమ సంఘం నాయకులు, వడ్డెర్లు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా జెరిపిటి కృష్ణమూర్తి, దలవాయి వెంకటనారాయణ, వడ్డే సిమెంట్ పోలన్నలు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 2024 సార్వత్రిక ఎన్నికల్లో వడ్డెర్లకు చట్టసభల్లో స్థానం కల్పించి వడ్డెరలకు రాజకీయ రంగ ప్రవేశం చేస్తామని పలుమార్లు మాట ఇచ్చి చివరికి నిలువునా ముంచారన్నారు. చివర వరకు పార్టీ టికెట్ల కేటాయింపులో పుట్టపర్తి నియోజకవర్గం వడ్డెర్లకు కేటాయిస్తున్నామని నమ్మబలికి.. మోసం చేసిందని దుయ్యబెట్టారు. రాష్ట్రంలో 40 లక్షల వడ్డెర జనాభా ఉన్న తమకు ఏ ప్రధాన పార్టీలు గుర్తించలేదని, 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లు ఇస్తామని చెప్పి ఇవ్వకపోవడంపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వడ్డెర్లు తెలుగుదేశం పార్టీపై మండిపడుతున్నారన్నారు. గత రెండు రోజుల నుండి ఐవీఆర్ఎస్ కాల్ ద్వారా సర్వే నిర్వహించి పుట్టపర్తి అసెంబ్లీ, లేక హిందూపురం పార్లమెంట్ స్థానాల్లో సర్వే నిర్వహించి చివరికి మోసం చేశారన్నారు. ఇలాంటి తెలుగుదేశం పార్టీని నమ్మి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వడ్డెర్లు ఓటు వేసే పరిస్థితి లేదన్నారు. ఇప్పటికైనా పార్టీ గుర్తించి ఎమ్మెల్యే, ఎంపీ స్థానం కేటాయించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వడ్డే వెంకటేష్, మారెప్ప, చక్రపాణి, మల్లికార్జున, గంగులప్ప, ఉత్తన్న మారెప్ప, నాగరాజు, హెూన్నూరు, నారాయణస్వామి, శ్రీరాములు, పెద్దన్న, కిష్ట, వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ముడ్ల గిరియప్పకు నివాళులర్పించిన సిడబ్ల్యుసి సభ్యులు రఘువీరా



మడకశిర మేజర్ న్యూస్ : సరిహద్దున వుంటున్న కర్ణాటక రాష్టం తూముకూరు జిల్లా మాజీ ఎంపీ ముడ్లిగిరి యప్ప గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందారు. తన చిర కాల రాజకీయ మిత్రుడు మృతి చెందిన విషయం తెలుసుకున్న సి డబ్ల్యా సి సభ్యులు డాక్టర్ రఘువీరారెడ్డి మృతుడి నివాసంకు చేరుకొనిపార్టీవ దేహం పై పుష్పగుచ్ఛాన్ని వుంచి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ నివాళులర్పించారు. ఈయన వెంట మాజీ ఎమ్మెల్యే సుధాకర్ ,గుడిబండ మండల అధ్యక్షుడు నాగరాజు, గు రుమూర్తిలు పాల్గొన్నారు.అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే ఈరన్న, శిరా (కర్ణాటక) మాజీ శాసనస భ్యులు రాజేష్ గౌడ్ , మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, అల్లిపీరా, దాదు, తదితరులు తరలి వెళ్ళి మృతుడు ముడ్లిగిరియప్ప భౌతిక కాయంపై పూలమాలవేసి ఘనంగా నివాళులు ర్పించారు.













తిరుమలలో ఘనంగా ముగిసిన

# శ్రీవారి తెప్పోత్సవాల దృశ్యాలు







## సుబ్బు మృతి పార్టీకి తీరని లోటు..

**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం పామిడి మండలం సొరకాయల పేట గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు రియల్ ఎస్టేట్ వ్యాపారి సుబ్బు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకుడు గుమ్మనూరు నారాయణ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కత్తిరిమల ప్రభాకర్ చౌదరి సుబ్బు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ మీ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అన్నివేళల అండగా ఉంటుంది అధైర్య పడకండి అని భరోసా కల్పించారు. అంతేగాక అందరినీ కలుపుకొని పోయి సింగల్ విండో అధ్యక్షునిగా సర్పంచ్ గా పోటీ చేశారు. కళ్ళేదంటే రోడ్డు ప్రమాదంలో మరణించడం చాలా బాధగా ఉందని వారు సంతాపం ప్రకటించారు. జింకల సంజీవ సుంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకుడు పాటిల్ తిమ్మారెడ్డి
## గుండెపోటుతో మృతి

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండల వైఎస్సార్ సీపీ నాయకులు వైఎస్ఆర్సిపి ప్రచార కమిటీ జిల్లా ఉపాధ్యక్షుడు పాటిల్ నాగిరెడ్డి సోదరుడు పాటిల్ తిమ్మారెడ్డి(61) ఆదివారం గుండెపోటుతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డి ఆయన సతీమణి భువనేశ్వరి, ఉరవకొండ వైస్ ఎంపీపీ



శ్రీనాథ్ రెడ్డి పాటిల్ తిమ్మారెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వీరితోపాటు మండల వైఎస్ఆర్సిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతుడు తిమ్మారెడ్డికి భార్య త్రివేణి, ఇద్దరు కుమారులు తరుణ్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మాజీ జే సి ఎస్ కన్వీనర్ పి. శ్రీనివాసులు, కన్వీనర్ మచ్చన్న, విరుపాపల్లి రాధాకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ రామేశ్వర రెడ్డి, కరుణాకర్, తిమ్మారెడ్డి, రఘురామి రెడ్డి, రామకృష్ణారెడ్డి, పూలు ప్రసాద్, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిత్య సురభి ట్రస్ట్ ఆధ్వర్యంలో
## విద్యార్థులకు ఓఆర్ఎస్ ఎనర్జీ డ్రింక్స్ పంపిణీ

అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్.ఎస్. నిర్మలమురళి చేతుల మీదుగా 300 మంది విద్యార్థులకు ఓఆర్ఎస్ ఎనర్జీ పంపిణీ చేశారు. అనంతపురం, బుక్కరాయసముద్రం, సింగనమల ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ బాల బాలికల వసతి గృహాల్లో విద్యార్థినీలకు ఓఆర్ఎస్ ఎనర్జీ డ్రింక్ అందజేశారు. అలాగే విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని చదువు పట్ల శ్రద్ధ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు. మానసిక ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు అంటే భయం లేకుండా ధైర్యంగా పరీక్షలు రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ.. స్వాతి రామాంజనేయులు వారి చైత్ర ఏజెన్సీస్ ద్వారా 1020 ప్యాకెట్స్ రీ రెబలాంజ్ విటర్స్ రూ. 40,800 ఖర్చుతో బాల బాలికలకు సంబంధించిన ఐదు వసతి గృహాల్లో ఓఆర్ఎస్ ఎనర్జీ డ్రింక్ ప్యాకెట్లను అందించామన్నారు. వారికి ట్రస్ట్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశామన్నారు. ప్రస్తుతం ఎండలు అధికంగా ఉన్నందున విద్యార్థులకు ఈ ఓఆర్ఎస్ డ్రింకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఆరోగ్యం పట్ల విద్యార్థులు జాగ్రత్తలు తీసుకోవాలి తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు ఓఆర్ఎస్ డ్రింకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రంగమ్మ అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ తాడిపత్రి, ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహము సింగనమల వసతి గృహం సంక్షేమ అధికారి మస్తాన్, షహంతాజ్, మాధవి లత, అనిత, రవీంద్రనాథ్ ఠాగూర్, ట్రస్ట్ సభ్యులు సౌదామణి, కిష్టప్ప, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాద బాధితులకు టిడిపి ఎప్పుడు అండగా ఉంటుంది

### కళ్యాణదుర్గం టిడిపి అభ్యర్థి కుటుంబ సభ్యులు

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం నియోజకవర్గం పరిధిలోని శెట్టూరు మండలం కంబాలపల్లి వద్ద శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కంబాలపల్లి కి చెందిన గొల్ల తిమ్మయ్య మృతి చెందగా, ఒకరు గాయపడడంతో అతనిని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించడం జరిగింది. ఈ రోడ్డు ప్రమాదంలో కంబాలపల్లికి చెందిన మృతి చెందిన గొల్ల తిమ్మయ్య మృతదేహానికి కళ్యాణదుర్గం నియోజకవర్గం టిడిపి ఉమ్మడి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు అల్లుడు దేవినేని ధర్మతేజ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కంబాలపల్లి గ్రామానికి చెందిన గొల్ల తిమ్మయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ నివాళులర్పించిన వారిలో అమలినేని సురేంద్ర అల్లుడు ధర్మతేజ తో పాటు చిత్తూరు మండలం మాజీ ఎంపీపీ కంబాలపల్లి చిత్తయ్య, కన్వీనర్ తిప్పేస్వామి, మాజీ కన్వీనర్ రామరాజు, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

**బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే తనయుడు యశ్వంత్ :** కంబాలపల్లి వద్ద రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందిన తిమ్మయ్య తోపాటు గాయపడిన మరో బాధితుడు ప్రసాద్‌ను అతడిని



మెరుగైన చికిత్స కోసం అనంతపురం ఆసుపత్రికి తరలించి చికిత్స చేయడంతో అక్కడికి చేరుకున్న కళ్యాణదుర్గమ నియోజకవర్గ టిడిపి ఉమ్మడి అభ్యర్థి అమలినేని సురేంద్రబాబు తనయుడు యశ్వంత్ పరామర్శిస్తూ బాధితుడికి మనోధైర్యం చెప్పి ఎల్లవేళలా తెలుగుదేశం పార్టీ అండగా ఉండి మీకు న్యాయం చేకూర్చుందని బాదితుడికి భరోసానిస్తారు.

## రాతి గుండు ఇరుసు పోటీలు

యాడికి, మేజర్ న్యూస్ : శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రాతిగుండు ఇరుసు పోటీలను ప్రారంభించారు. ఇరుసు పోటీల్లో కొండపల్లికి చెందిన శివరాజు మొదటి బహుమతి 10000 రూపాయలు, వంక రాజు కాల్వ ఐదు వేల రూపాయలు తిమ్మాపురం వీరేష్ కు మూడు వేల రూపాయలు మూడో బహుమతి బొంబాయి రమేష్ చేతుల మీద ప్రధానం చేశారు. అలాగే రాతి గుండు పోటీల్లో వలివెందకుండా చెందిన మనోహర్ కి పదివేల రూపాయలు, తెలంగాణకు చెందిన లాల్ బాషా రెండో బహుమతి,



మూడో బహుమతి గోసరపల్లికి చెందిన అర్జున్ లకు బహుమతులు అందజేశారు.

# ఘనంగా రేణుకాచార్యుల జయంతి వేడుకలు

ఉరవకొండ, మేజర్ న్యూస్ : రేణుకాచార్యుల వేదమార్గాలు, బోధనలు అనుసరణీయమని మండల జంగమ సంక్షేమ సంఘం అధ్యక్షులు గుడి బండయ్య, ఉపాధ్యక్షులు మఠం రాచప్పయ్య స్వామి, కార్యదర్శి మఠం రుసీంద్ర, కొళ్ళి బసవరాజు అన్నారు. ఆదివారం పట్టణంలోని పురాతన మల్లేశ్వర ఆలయంలో జంగమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రేణుకాచార్యుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రేణుక ఆచార్యుల జయంతిని పురస్కరించుకొని తొలుత అర్చకులు కొల్లి హంపయ్య మల్లేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం జంగమ సంక్షేమ సంఘం ప్రతినిధులు రేణుకాచార్యుల జయంతి సందర్భంగా మహనీయుల చిత్రపటానికి పూలమాలతో అందంగా అలంకరించి విశిష్ట పూజలు ఆచరించారు. జంగమ సంక్షేమ సంఘం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ



సంఘం సభ్యులు విజయ్ కుమార్, శ్రీకంఠం, మఠం ప్రసాద్, మఠం రాజేష్, మఠం నటరాజ్, మఠం సూర్య ప్రకాష్, మఠం ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలతో మమేకమయ్యేందుకే "పల్లె నిద్ర"

**- వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు.**

గార్లదిన్నె మేజర్ న్యూస్ : ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలను తెలుసుకొని, వాటిని పరిష్కరించేందుకే గడపగడపకు ఎన్నికల ప్రచారం తర్వాత రెండవ రోజు "పల్లెనిద్ర" కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఎం. వీరాంజనేయులు తెలిపారు. గార్లదిన్నె మండలం కొప్పులకొండ గ్రామంలో పార్టీ నాయకులు, ప్రజలతో కలసి స్థానిక సమస్యలను పట్ల సమావేశం నిర్వహించి, బిసి కాలనీలో బస చేయడం జరిగింది. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని వారికి వివరించారు. రానున్న ఎన్నికలలో మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నను చేసుకుంటే మనకి ఎలాంటి సంక్షేమం అభివృద్ధి జరుగుతుంది అనేటువంటి అంశాలపై వారితో చర్చించారు. స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వాటిని ప్రభుత్వం వచ్చాక పరిష్కరించడానికి కృషి చేస్తానని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెంకట్ నారాయణ నాయకులు, ప్రజలు, పాల్గొన్నారు.



## శృంగేరి శారదాపీఠానికి
## ఒక ఎకరం భూమి వితరణ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప పూర్వ కరణం వెంకటగిరియప్ప కుమారుడు ప్రకాష్ రావు తనవంతు భాగం కింద ఎకరం భూమిని శృంగేరి శారదా పీఠానికి సమర్పించవలెనని చేసుకొని విన్నపమును పరిగణలోకి తీసుకున్న శృంగేరి జగద్గురులు ఆదేశం మేరకు శృంగేరి పీఠం ప్రతినిధి అయిన శ్రీవిద్య శంకర్ స్థల పరిశీలనకై దాదాపు 150 సంవత్సరాల తర్వాత బెలుగుప్పకు రావడంపై హర్షితరేకాలు వ్యక్తం చేయడం జరిగింది. పైగా శ్రీ మఠం వారు చేపట్టిన కార్యములో తమ సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.